RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బుర్ర వెంకన్న  కరీంనగర్  సంపుటి :17  సంచిక :253  బుధవారం, జనవరి 07, 2026  పేజీలు 20,  వెల 5/-

# కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

మన పిల్లలకు మంచి భవిష్యత్ కోసం తపన

నగరంలోపల ఉన్న పరిశ్రమలను అవతలికి తరలింపు

నగరంలో పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలన్నదే లక్ష్యం

పారిశ్రామక ప్రాంతాలను నివాస యోగ్యంగా మారుస్తాం

హిల్ట్‌పాలసీపై ప్రకటన చేస్తూ..

మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రేపటి తరాల భవిష్యత్ కోసం హిల్ట్‌పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హిల్ట్‌పాలసీపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. 'హిల్ట్‌పాలసీని సాదాసీదా భూమార్పిడిగా చూస్తున్నారు. దీనిపై సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తాం. హిల్ట్ పాలసీ ద్వారా పారిశ్రామిక ప్రాంతం.. నివాస ప్రాంతంగా మారుతుంది. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాల్లో కాలుష్యం లేకుండా చేసేందుకు సీఎం యత్నిస్తున్నారు. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలివైపునకు తరలిస్తాం అని అన్నారు. -మిగతా2లో



## 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం

అందుకు అనుగుణంగా పెట్టుబడులకు ప్రోత్సాహం

మండలిలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి 2

## ఎపి ట్రాప్‌లో కాంగ్రెస్ పడిపోతోంది



మా హయాంలోనే 90శాతం పనులు పూర్తి

పదిశాతం పనులు పూర్తి చేస్తే నీళ్లు వాడుకోవచ్చు

పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై బిఆర్ఎస్

కొత్త ప్రాజెక్టు కడితే ఎప్పటికి పూర్తవుతుందో ?

రిజర్వాయర్లను సందర్శించిన బిఆర్ఎస్ నేతలు

కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 10 శాతం పనులను పూర్తిచేస్తే నీళ్లను వాడుకోవచ్చని మాజీమంత్రి, బిఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు కొత్త ప్రాజెక్టు కడితే ఎప్పటికి పూర్తవుతుందని ప్రశ్నించారు. ఏపీ ట్రాప్‌లో కాంగ్రెస్ నేతలు పడిపోవద్దన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పాలమూరు -మిగతా2లో




## 10 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు

తెలంగాణ ప్రభుత్వం ప్రకటన

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ప్రకటించింది. జనవరి 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. ఈ సెలవులు ప్రభుత్వ, ప్రైవేటు, వాణిజ్య పాఠశాలలకు వర్తిస్తాయని పేర్కొంది. జనవరి 16వ తేదీన కనుమ 2లో

## సంక్రాంతి రద్దీకి ప్రత్యేక బస్సులు

-వివరాలు2లో-



## సింగరేణిలో త్వరలో క్యాథ్ ల్యాబ్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సింగరేణి కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 75 రోజుల్లో గోదావరిఖనిలో క్యాత్ ల్యాబ్ ప్రారంభిస్తామని చెప్పారు. సింగరేణిపై శాసనసభలో -మిగతా2లో

## కాలుష్య నివారణకు ఇవి పాలసీ అమలు

●ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు

●ఈవి వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల పెంపునకు చర్యలు

●అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఈవి వాహనాల బ్యాటరీల సామర్థ్యం పెంపునకు కంపెనీలు చర్యలు చేపట్టాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈవి పాలసీ కింద తయారీదారులు, డీలర్లతో భేటీ ఏర్పాటు చేశామని అన్నారు. ఈవి వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య పెంపునకు చర్యలు ఉంటాయన్నారు. మంగళవారం శాసనసభలో పొన్నం మాట్లాడుతూ..



## అశాస్త్రీయంగా జిల్లాల ఏర్పాటు

అసెంబ్లీలో చర్చించి సరిచేస్తామన్న పొంగులేటి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో గత ప్రభుత్వం జిల్లాలు, మండలాలను అశాస్త్రీయంగా, అసంబద్ధంగా రూపొందించిందని రెవెన్యూమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. దీనిని సవరించాల్సి ఉందన్నారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి మాట్లాడుతూ..మ్యాజిక్ ఫిగర్ కోసమే రాష్ట్రంలో మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపట్టిందని విమర్శించారు.అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సమాధా -మిగతా2లో

## హిల్ట్ పాలసీలో లోపాలు సవరించాలి

పరిశ్రమలను మూసేసేలా ప్రభుత్వ విధానాలు

బిజెపి శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హిల్ట్ పాలసీకి సంబంధించి సబ్ కమిటీ నిర్ణయాలను ఎందుకు బయట పెట్టలేదని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. జీవో 27 చాలా వివాదాస్పదంగా ఉందని అన్నారు. హిల్ట్ పాలసీపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. జీవో లీక్ కావడంపై ప్రభుత్వంలో ఆందోళన ఉంది. టౌన్‌షిప్‌లు, అపార్ట్‌మెంట్‌లు ఉండాలని జీవో 27లో ఉంది.అతితక్కువ ధరకు భూములు ఇచ్చారు. 22 పారిశ్రామికవాడలను అన్యాక్రాంతం చేస్తున్నారు. ఫార్మాసిటీకోసం రైతుల నుంచి సేకరించిన-2లో



## పాలమూరు మళ్లీ దివాలా తీసేలా కుట్రలు

కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ శ్రీనివాస గౌడ్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఉమ్మడి ఏపీలో అత్యంత దారుణంగా నష్టపోయిన జిల్లా పాలమూరు అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పాలమూరు జిల్లాను మంత్రులు ఎవరూ పట్టించుకోలేదని తెలిపారు. ఆస్తులు కూడబెట్టుకున్నారు తప్ప రైతులను ఆదుకోలేదని విమర్శించారు. -2లో



## క్రాప్ హాలీడే ఇచ్చిన ప్రాజెక్టు నుంచి నీళ్లు ఎత్తిపోస్తారా

జూరాల నుంచి నీళ్లు ఎత్తిపోయడం అసాధ్యం

కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జూరాల నుంచి పాలమూరు లిఫ్ట్ పెడితే ఒక్క చుక్క నీరు కూడా రాదని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఎన్ని రోజులు పంపింగ్ చేసినా లాభం ఉండదని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాను ఎడారిగా మార్చే ఆలోచనలు చేస్తున్నారని అన్నారు. దీనిపై ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. -మిగతా2లో

## హైదరాబాద్‌లో ఈగిల్ టీమ్ దాడులు

10 కిలోల గంజాయిని స్వాధీనం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీసులు చర్యలు చేపడుతున్నప్పటికీ తరచూ ఎక్కడో ఒకచోట డ్రగ్స్ కలకలం రేపుతూనే ఉన్నాయి. పోలీసులు ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తూ కట్టడి చేస్తున్నప్పటికీ హైదరాబాద్ లో డ్రగ్స్ దందాకు అడ్డుకట్ట పడటం లేదు. -మిగతా2లో

## ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ

●శ్వాసకోస సంబంధ సమస్యలతో చేరిక

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కాంగ్రెస్ పార్లమెంటరీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో ఆమెను కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆస్పత్రిలో చేర్పించారు. సోనియాగాంధీ తీవ్రమైన దగ్గుతో బాధపడుతున్న నేపథ్యంలో ఆమెను వైద్యులు పర్యవేక్షణలో ఉంచారు. ఆస్పత్రి వర్గాల సమాచారం ప్రకారం..సోనియా గాంధీకి సీనియర్ -మిగతా2లో

## యాప్ ఆధారిత డిపాజిట్లతో 850 కోట్ల మోసం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఫాల్కన్ ఎండీ అమర్‌దీప్‌ను తెలంగాణ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. ముంబయిలో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే అమర్‌దీప్‌పై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ నుంచి ఆయన ముంబయికి చేరుకోవడంతో ఇమిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకొని తెలంగాణ పోలీసులకు సమాచారం -మిగతా2లో



ఫాల్కన్ ఎండీ అమర్‌దీప్ అరెస్ట్

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



## 10 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు

-మొదటి పేజీ **తరువాయి:** జనవరి 16వ తేదీన కనుమ రోజును పురస్కరించుకుని ఐచ్ఛిక సెలవు కూడా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. కనుమ రోజున రైతులు తమ పండుగను ప్రత్యేకంగా చేసుకుంటారు. కనుమ రోజున ఉత్సవాలు, పండుగ సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. జనవరి 17వ తేదీ నుంచి అన్ని పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయని స్పష్టం చేసింది. ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులను తమ ఇళ్లకు తీసుకురావడానికి తల్లిదండ్రులు ప్లాన్ చేసుకుంటున్నారు.

## సంక్రాంతి రద్దీకి ప్రత్యేక బస్సులు

-మొదటి పేజీ **తరువాయి:** సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఏపీ, తెలంగాణ జిల్లాలకు ఆర్టీసీ బస్సులు నడుపుతుందని రంగారెడ్డి రీజియన్ మేనేజర్ శ్రీలత తెలిపారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ప్రత్యేక బస్సులను నడుపుతామని అన్నారు. ఈ మేరకు స్పెషల్ ఆపరేషన్స్‌పై మహాత్మాగాంధీ బస్టాండ్‌లో పోలీస్, ట్రాఫిక్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. బస్సులపై వారికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ రాయలసీమ వైపు వెళ్లే బస్సులు ఆరాంఘర్.. ఉత్తర తెలంగాణకు జేబీఎస్.. విజయవాడ, నల్లగొండ, ఖమ్మం ప్రాంతాలకు ఎల్‌బీనగర్ నగర్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు చెప్పారు.

## సింగరేణిలో త్వరలో క్యాథ్ ల్యాబ్: భట్టి

-మొదటి పేజీ **తరువాయి:** 32మంది వైద్యుల కోసం నోటిఫికేషన్ ఇచ్చాం. త్వరలో భర్తీ చేస్తాం. 176 మంది పారామెడికల్ సిబ్బంది నియామక పక్రియ జరుగుతోంది. సింగరేణి ఆస్పత్రుల్లో మార్చి నాటికి వైద్యులు, సిబ్బంది ఖాళీలను భర్తీ చేస్తాం. విశ్రాంత ఉద్యోగులు అక్కడ మందులు అందించేలా చర్యలు చేపడతాం అని భట్టి విక్రమార్క తెలిపారు.

## అశాస్త్రీయంగా జిల్లాల ఏర్పాటు

-మొదటి పేజీ **తరువాయి:** బీఆర్ఎస్ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్వ్యవస్థీకరణను సరిచేస్తామని పొంగులేటి పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వ తప్పిదాలతో ఒకే నియోజకవర్గంలోని నాలుగు మండలాలు.. నాలుగు జిల్లాల్లో ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనిపై అసెంబ్లీలో చర్చించి అందరి ఆమోదంతో పునర్వ్యవస్థీకరణ చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు.

## హిల్ట్ పాలసీలో లోపాలు సవరించాలి

-మొదటి పేజీ **తరువాయి:** ఆ భూములపై హైకోర్టు అఫిడవిట్ అడిగింది. పరిశ్రమలను మూసివేసేలా ప్రస్తుత పాలసీ ఉంది. గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దు చేసే అధికారం ప్రస్తుత ప్రభుత్వానికి ఉంది. గత ప్రభుత్వం ఇచ్చిన జీవోలో తప్పులు ఉంటే వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. అంతేగానీ పరిశ్రమల భూములను రియల్ ఎస్టేట్ భూములుగా మార్చాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. ఇది సరికాదన్నారు. భారత రాష్ట్ర సమితికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 43,342 జీవోలు దాచి పెట్టింది. ప్రస్తుత ప్రభుత్వం 19,064 జీవోలు ఇస్తే.. 3,290 జీవోలు మాత్రమే పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయని ఆరోపించారు.

## క్రాప్ హాలీడే ఇచ్చిన ప్రాజెక్టు నుంచి నీళ్లు ఎత్తిపోస్తారా

-మొదటి పేజీ **తరువాయి:** ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎందుకు ఈ ప్రాజెక్టు గురించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడలేదని ప్రశ్నించారు. యాసంగిలో జూరాల ప్రాజెక్టు కింద ఆయకట్టుకు క్రాప్ హాలీ డే ఇచ్చారని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి గుర్తుచేశారు. క్రాప్ హాలీడే ఇచ్చిన ప్రాజెక్టు నుంచి నీళ్లు ఎత్తిపోస్తారా అని ప్రశ్నించారు. జూరాల నుంచి నీళ్లు ఎత్తిపోయడం అసాధ్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలు మళ్లీ తొండి మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నేతలు అజ్ఞానంతో మాట్లాడటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. బూత్‌పూర్ రిజర్వాయర్ నుంచి నీటిని ఎలా ఎత్తిపోస్తారని ప్రశ్నించారు. పాలమూరులో పడావు పడ్డ ప్రాజెక్టులపై గులాబీ పార్టీ సమరభేరీ మోగించింది. ఈ క్రమంలో జూరాల ప్రాజెక్టును మాజీ మంత్రులు నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లతో కూడిన బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం సందర్శించింది. నార్లపూర్ పంప్‌హౌజ్, రిజర్వాయర్, వ్టటెం పంప్‌హౌజ్, కరివెన రిజర్వాయర్లను సందర్శించారు. ప్రాజెక్టులను పడావు పెట్టిన ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అట్టర్ ఎ÷-లాప్ అవుతుందని విమర్శించారు. కొడంగల్ లిఫ్ట్‌తో ప్రజాధనం కచ్చితంగా వృథా అవుతుందని అన్నారు. కేసీఆర్ గొప్పగా ప్రాజెక్టు డిజైన్ చేస్తే.. దాన్ని పడావు పెట్టారని మండిపడ్డారు. కాల్వలకు టెండర్లు పిలిచి పూర్తి చేస్తే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలకు నీళ్లు వస్తాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి అవగాహన లేకుంటే నిపుణులతో మాట్లాడి తెలుసుకోవాలని సూచించారు. మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇచ్చి కమిషన్లు దండుకున్న ఘనత కాంగ్రెస్ పాలకులదే అని లక్ష్మారెడ్డి విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 90 శాతం పూర్తయ్యాయని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి ఉంటే ఆరు నెలల్లోనే పాలమూరు ప్రాజెక్టు పూర్తయ్యేదని అన్నారు. ప్రాజెక్టులు పూర్తి చేయకుండా నోటికొచ్చిన అబద్ధాలు మాట్లాడుతున్నారని లక్ష్మారెడ్డి మండిపడ్డారు. చంద్రబాబుకు చెప్పి రాయలసీమ ప్రాజెక్టును ఆపించానని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి అంటే.. ఆ వ్యాఖ్యలను ఏపీ ప్రభుత్వం తీవ్రంగా ఖండించిందని తెలిపారు.

## హైదరాబాద్‌లో ఈగిల్ టీమ్ దాడులు

-మొదటి పేజీ **తరువాయి:** హైదరాబాద్ లో ఈగల్ ఫోర్స్, ఎస్ఆర్ నగర్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ లో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. నేచర్ క్యూర్ హాస్పిటల్ రైల్వే స్టేషన్ దగ్గర రూ. ఐదు లక్షల విలువజేసే 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు డ్రగ్స్ సప్లై చేస్తున్న మైనర్ ను అరెస్ట్ చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న మైనర్ బాలుడు ముంబై డ్రగ్ సిండికేటర్లకు డ్రగ్ ట్రాన్స్పోర్టర్ గా పని చేస్తున్నట్లు గుర్తించారు పోలీసులు. ఆర్థికంగా బలహీనుడైన బాలుడిని వినియోగించుకొని ముంబై ముఠా డ్రగ్స్ దందా చేస్తున్నట్లు తెలిపారు పోలీసులు. ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి తరలిస్తుండగా పక్కా సమాచారంతో తనిఖీలు నిర్వహించిన పోలీసులు మైనర్ ను అదుపులోకి తీసుకున్నారు. 10 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని మైనర్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు అతన్ని ఎస్ఆర్ నగర్ పోలీసులకు అప్పగించారు. ఆఖా చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఎస్ఆర్ నగర్ పోలీసులు. పరారీలో ఉన్న ముంబై డ్రగ్ సరఫరాదారుల కోసం ఈగల్ టీం గాలింపు చేపట్టింది .

## ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ

-మొదటి పేజీ **తరువాయి:** సోనియా గాంధీకి సీనియర్ పల్మనాలజిస్ట్ పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి స్థిరంగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో నెలకొన్న తీవ్ర వాయు కాలుష్యం కారణంగానే సోనియా గాంధీకి ఈ అనారోగ్యం ఏర్పడినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. కాలుష్య స్థాయిలు పెరగడంతో శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని వైద్యులు సూచించారు. వైద్యుల సూచనల మేరకు సోనియాగాంధీకి అవసరమైన పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరిస్థితిని నిశితంగా వైద్యులు గమనిస్తున్నట్లు సమాచారం. కాగా గతంలోనూ సోనియాగాంధీ పలు ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే.

# కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

-మొదటి పేజీ **తరువాయి:** ఈ పాలసీ మేము కొత్తగా చేస్తున్నది కాదు. దీనికోసం విస్తృతంగా చర్చలు జరిగాయి. వనరులు సమకూర్చుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది. హిల్ట్ పాలసీ గురించి తెలియకుండా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. పారిశ్రామికవేత్తల భూములను.. ప్రభుత్వ భూములని ప్రచారం చేస్తున్నారు. జీవో ఎంఎస్ 19కు సంబంధించి లీజు భూములపై ప్రభుత్వానికి సర్వాధికారులు ఉంటాయని గత ప్రభుత్వం జీవో తెచ్చింది. స్వచ్ఛందంగా ముందుకు వస్తే భూములు కన్వర్ట్ చేస్తాం. నగరవాసులను కాలుష్యం నుంచి రక్షించాలన్నదే మా లక్ష్యం అన్నారు. మా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హేతుబద్ధత, శాస్త్రీయత ఉండాలని చూస్తున్నాం. భవిష్యత్ గురించి ఆలోచించే మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. మనం ఇన్ఫర్మేషన్ రెవల్యూషన్‌లో ఉన్నామని, అంతరిక్షంలో ఇళ్లు కట్టుకోబోతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నాం కానీ, ఈ భూమిపై పుట్టిన జీవికి స్వచ్ఛమైన గాలి, నీరు అందించలేని అసమర్థ నాగరికతలో ఉన్నామనేది చేదు నిజం. అభివృద్ధి పేరిట జరుగుతున్న పర్యావరణ విధ్వంసాన్ని ఆపి, రాబోయే తరాలకు ఒక 'క్లీన్ ఎన్విరాన్ మెంట్'ను అందించడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం 'హిల్ట్' పాలసీకి శ్రీకారం చుట్టిందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. చాలా మంది హిల్ట్ పాలసీని కేవలం పారిశ్రామిక ప్రాంతాలను నివాస ప్రాంతాలుగా మార్చే ఒక సాదాసీదా 'ల్యాండ్ ట్రాన్స్‌ఫార్మేషన్' ప్రక్రియగా చూస్తున్నారు. కానీ ఇది కేవలం రెవెన్యూ రికార్డుల్లో మార్పు కాదు. 'పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలికి తరలించి, మన పిల్లలకు పీల్చేందుకు స్వచ్ఛమైన గాలిని, తాగేందుకు విషరహితమైన నీటిని అందించాలన్నదే మా సంకల్పం. ఇది రాబోయే తరాల కోసం మా ప్రభుత్వం వేస్తున్న ఆరోగ్యకరమైన పునాది అని మంత్రి వివరించారు. 1970వ దశకంలో హైదరాబాద్ పారిశ్రామిక ప్రస్థానం మొదలైంది. అప్పట్లో బాలానగర్, సనత్ నగర్, ఉప్పల్, జీడిమెట్ల వంటి ప్రాంతాలు నగరం వెలుపల ఉండేవి. కానీ నేడు..ఈ ప్రాంతాలు నగరం నడిబొడ్డున చేరాయి. ఫ్యాక్టరీ గోడ పక్కనే అపార్ట్‌మెంట్లు వెలిశాయి. పరిశ్రమల చిమ్నీల నుండి వచ్చే విషపూరిత పొగ నేరుగా బెడ్‌రూమ్‌ల్లోకి ప్రవేశిస్తోంది. నివాస గృహాలకు, పరిశ్రమలకు మధ్య ఉండాల్సిన 'బఫర్ జోన్' మాయమైపోయింది. మనం మన పిల్లల కోసం కోట్ల ఆస్తులు కూడబెట్టవచ్చు కానీ, వారు పీల్చే గాలి, తాగే నీరు విషతుల్యం అయితే ఆ ఆస్తుల వల్ల ఉపయోగం ఏంటని మంత్రి ప్రశ్నించారు. ఇది 'బిడ్డలకు బంగారు గిన్నెలో విషం ఇచ్చి తాగమన్నట్టు' ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి ఒక్కసారి నాశనమైతే తిరిగి రాదని, మనం ఈ భూమికి యజమానులం కాదని, కేవలం ధర్మకర్తలం మాత్రమేనని గుర్తుచేశారు. చరిత్రలో గొప్ప మార్పులన్నీ ఒకే అడుగుతో మొదలవుతాయని, అభివృద్ధి పేరిట జరుగుతున్న విధ్వంసాన్ని ఆపడానికి ఆ మొదటి అడుగు తెలంగాణ నుండే ఎందుకు పడకూడదని మంత్రి శ్రీధర్ బాబు ఉద్ఘాటించారు. రాజకీయ విమర్శలు పట్టించుకోకుండా, నేల మనుగడ కోసం, పిల్లల ప్రాణాలను కాపాడటం కోసం ఈ చారిత్రక బాధ్యతను ప్రభుత్వం భుజానెత్తుకుందని ఆయన స్పష్టం చేశారు. పరిశ్రమలను జనావాసాలకు దూరంగా తరలించడం ద్వారా హైదరాబాద్‌ను కేవలం కాంక్రీట్ వనంగా కాకుండా, ఒక నివాసయోగ్యమైన మహా నగరంగా మార్చడమే 'హిల్ట్' పాలసీ అంతిమ లక్ష్యమని ఆయన వ్యాఖ్యానించారు.

# 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం

-మొదటి పేజీ **తరువాయి:** తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికల్లా 3 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలనే దృఢమైన సంకల్పంతో ముందుకు సాగుతున్నామని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. అందుకు అనుగుణంగానే పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. శాసనమండలిలో ఆయన మాట్లాడారు. పెట్టుబడిదారులకు సులువుగా ఉండే విధంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ విధానాన్ని తీసుకొచ్చా మన్నారు. తెలంగాణ రైజింగ్ సదస్సులో రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ఈనెల 19న మరోసారి వరల్డ్ ఎకనమిక్ సమిట్‌కు వెళుతున్నామని, భారీగా పెట్టుబడులు తీసుకొస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. హ్యూసెంట్రియో, సిస్టా ఐటీ సంస్థల ద్వారా వెయ్యి చొప్పున ఉద్యోగాలు వస్తాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. జాబ్ క్యాలెండర్ విషయంలో సామాజిక అంశం పరిశీలిస్తున్నామని అన్నారు. ఉబెర్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని.. త్వరలో ఏర్పాటు చేస్తుందని, కాగ్నిజెంట్ సంస్థ ద్వారా 5 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని తెలియజేశారు. పోచారం ఇన్ఫోసిస్ సంస్థ విస్తరణ ద్వారా 17 వేల మంది ఉపాధి, విప్రో సంస్థ విస్తరణ ద్వారా మరో 5 వేల మందికి ఉపాధి ఉంటుందని అన్నారు. 70 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని కొనియాడారు. ఇప్పటికే 70 జిసిసిలు రాష్ట్రానికి వచ్చాయని.. సైబర్ సెక్యూరిటీ, క్వాంటమ్ కంప్యూటింగ్ లో ముందుకెళు_న్నామని పేర్కొన్నారు. ఇప్పటికే జినోమ్ వ్యాలీ నాలుగో దశ కూడా పూర్తయిందని, ఐటీ కంటే ఎక్కువగా ఫార్మా ఎగుమతులు జరుగుతున్నాయని అన్నారు. ఏరోస్పేస్, రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు ఎక్కువగా జరుగుతున్నాయని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.

## ఎపి ట్రాప్‌లో కాంగ్రెస్ పడిపోతోంది

-మొదటి పేజీ **తరువాయి:** ఈ క్రమంలో జూరాల ప్రాజెక్టును మాజీ మంత్రులు నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లతో కూడిన బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం సందర్శించింది. నార్లపూర్ పంప్‌హౌజ్, రిజర్వాయర్, వ్టటెం పంప్‌హౌజ్, కరివెన రిజర్వాయర్లను సందర్శించారు. ప్రాజెక్టులను పడావు పెట్టిన ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. జూరాలకు సరాసరి 25 రోజులు వరద వస్తుందని అన్నారు. జూరాల ప్రాజెక్టు కడితే తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. 3 లక్షల పైచిలుకు జనం ముంపునకు గురవుతారని పేర్కొన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తయి అన్ని రిజర్వాయర్లను నింపితే 68 టీఎంసీల నీళ్లు వస్తాయని తెలిపారు. అవసరమైతే మళ్లీ నీళ్లను నింపుకోవచ్చని అన్నారు. దీనివల్ల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. తెలంగాణ నీళ్లను వాడుకుంటే ఇబ్బందని జూరాల ప్రాజెక్టు తీసుకొచ్చారని మండిపడ్డారు. జూరాల ప్రాజెక్టును కాంగ్రెస్ నాయకులు 40 ఏళ్ల నుంచి ప్రజలకు చూపిస్తున్నారని నిరంజన్ రెడ్డి తెలిపారు. జూరాల నుంచి నీళ్లు తీసుకోవడం అంటే పాలమూరుకు నీళ్లు వద్దని చెప్పడమే అని స్పష్టం చేశారు. ఇంత చేసినా జూరాల వద్ద నీళు_ండవని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచిని తక్కువ చేసి చూపించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఏం కోల్పోయామో అర్థమైతే ఎప్పటికీ మిమ్మల్ని క్షమించరని హెచ్చరించారు. చరిత్రలో కాంగ్రెస్‌కు స్థానమే ఉండదని.. ఎప్పటికైనా చరిత్రలో నిలిచేది కేసీఆరే అని స్పష్టం చేశారు. దొంగ మాటలు, మోసాలతో ప్రజలను ముంచాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి జీవో 24ను ఒకసారి చదువుకోవాలని సూచించారు. 90 శాతం పనులు పూర్తయిన ప్రాజెక్టును ఆపడమేంటని ఆయన ప్రశ్నించారు. తట్టెడు మట్టి తీయకుండానే బీఆర్ఎస్ ప్రభుత్వంపై అబద్దాలు ఆడుతున్నారని మండిపడ్డారు. అనేక కేసులు వేసి ఏపీ ప్రభుత్వానికి కాంగ్రెస్ నాయకులు సహకరించారని ఆరోపించారు. జూరాల నుంచి పాలమూరుకు నీళ్లు అంటేనే పెద్ద కుట్ర అని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. తప్పుల తడకగా ఉత్తమ్ కుమార్ రెడ్డి పీపీటీ ఇచ్చారని విమర్శించారు. హరీశ్‌రావు పవర్‌ఫుల్ ప్రజెంటేషన్‌తో ఉత్తమ్‌కు పీపీటీతో సమాధానమిచ్చారని తెలిపారు. ప్రజలకు అన్ని విషయాలపై సంపూర్ణ అవగాహన ఉందని అన్నారు. కృష్ణా నది నీళ్లను తెలంగాణకు దక్కకుండా చేసేందుకే కుట్రలు కొనసాగుతున్నాయని ఆరోపించారు.అప్పుడైనా.. ఇప్పుడైనా కృష్ణా నీళ్లు పాలమూరుకు రాకుండా చేస్తున్నారని అన్నారు. నిజాం కాలంలోనే కృష్ణా నీటి కోసం అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేశారని తెలిపారు. తుంగభద్రలో నీటి పంపకాలపై 65 టీఎంసీల కోసం 1944లోనే ఒప్పందాలు జరిగాయని అన్నారు. భీమా ప్రాజెక్టును యాదగిరి జిల్లాలో మొదట ప్రతిపాదించారని, ఆలమట్టిని కూడా నిజాం కాలంలోనే ప్రతిపాదించారని తెలిపారు. పాలమూరుకు 174 టీఎంసీల నీళ్లు ఇవ్వాలని నిజాం పలు ప్రాజెక్టులను నిర్మించారని పేర్కొన్నారు. కానీ నిజాం కాలంలో ప్రతిపాదించిన ప్రాజెక్టులను నెహ్రూ ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తుచేశారు. అప్పటి నుంచే తెలంగాణకు అన్యాయం చేయడం ప్రారంభమైందని తెలిపారు. సిద్దేశ్వరం దగ్గర కట్టాల్సిన శ్రీశైలం ప్రాజెక్టును 86 కిలోమీటర్ల కింద కట్టారని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. సిద్దేశ్వరం దగ్గర ఆ ప్రాజెక్టు కట్టి ఉంటే గ్రావిటీ ద్వారా పాలమూరుకు నీళ్లు వచ్చేవని పేర్కొన్నారు. జల విద్యుత్ కోసం కట్టిన శ్రీశైలం నుంచి తెలుగుగంగ పేరుతో నీటిని తరలించారని అన్నారు. తెలుగుగంగ ద్వారా కడప, నెల్లూరు జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు నీళ్లు అందించారని పేర్కొన్నారు. కృష్ణా నదిని మొత్తం మలుపుకు పోయేలా పోతిరెడ్డిపాడును చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీశైలం దరిదాపుల్లోకి రాకుండా చేసే కుట్ర అప్పుడు జరిగిందని.. ఇప్పుడు కూడా జరుగుతోందని అన్నారు. కాంగ్రెస్ లేవనెత్తిన అంశం అసాధ్యమని తెలిపారు.

# కాలుష్య నివారణకు ఇవి పాలసీ అమలు

-మొదటి పేజీ **తరువాయి:** ఈవీ వాహనాల రాయితీ అమలుతో రూ.900 కోట్ల పన్ను నష్టం అని.. ఉద్యోగులు ఈవి వాహనాలు కొనుగోలు చేస్తే 20 శాతం తగ్గింపు ఉంటుందని పొన్నం తెలియజేశారు. ఉద్యోగులకు 20 శాతం వరకు తగ్గించాలని కంపెనీలను కోరామని అన్నారు. ఎంఎన్ సి కంపెనీలు ఈవి వాహనాలు కొనుగోలు చేసేలా విధానం ఉంటుందని, పిఎం ఈ డ్రైవ్ కింద 575 ఆర్టిసి బస్సులు నడుస్తున్నాయని చెప్పారు. కొత్తగా 200కు పైగా ఈవి బస్సులు వస్తున్నాయని, వరంగల్ లో 100, నిజామాబాద్ లో 50 బస్సులు వస్తున్నాయని పేర్కొన్నారు. 15 ఏళ్లు దాటిన వాహనాలను స్క్రాప్ చేయాలని, స్క్రాప్ పాలసీ కింద ప్రోత్సాహం ఇచ్చేలా జివో తీసుకువచ్చామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా మంత్రి ఈ కీలక ప్రకటన చేశారు. తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఈవీ పాలసీని తీసుకువచ్చామని, ఈ ఏడాది కాలంలో లక్ష ఈవీ వాహనాలు అమ్ముడయ్యాయని వెల్లడించారు. కాలుష్యం తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలని భాజపా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలపై కేంద్రం సబ్సిడీ ఇస్తోందని.. రాష్ట్ర ప్రభుత్వం కూడా అలా ఇస్తోందా? అని ప్రశ్నించారు. ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఈవీలను తక్కువగా వినియోగిస్తున్నారు. రాష్ట్రం మొత్తంపై ఆ తరహా వాహనాలు 70 వేలే నడుస్తున్నాయి. కాలుష్యం తగ్గాలంటే ఈ సంఖ్య పెరగాలి. రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ ప్రభుత్వం ప్రోత్సహించాలి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలి. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల మీద కేంద్రం సబ్సిడీ ఇస్తుంది.. తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల మీద సబ్సిడీ ఇస్తుందా? కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో 40శాతం మాత్రమే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ఉందని తెలిపారు.ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ వాహనాలను వాడటం లేదని.. తెలంగాణలో 70 వేల ఎలక్ట్రిక్ వాహనాలే నడుస్తున్నాయని వెల్లడించారు. పొల్యూషన్ తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలి.. రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ.. ప్రోత్సహించాలని కోరారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలని తెలిపారు. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని చెప్పారు. త్రీ వీలర్, ఫోర్ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రమోట్ చేయాలని సిర్పూర్ బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. 'హైదరాబాద్‌ను పొల్యూషన్ ఫ్రీ చేయాలంటే.. ఎలక్ట్రిక్ వాహనాలను వాడాలి.. ఎలక్ట్రిక్, సోలార్ ప్యానెల్ తో నడిచే వాహనాలను ప్రోత్సహించాలి.. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలంటే పెద్ద ఎత్తున సబ్సిడీలు కల్పించాలి.. పార్కింగ్ స్థలాల్లో ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి.. ఇవీ పాలసీని తీసుకుని వస్తున్నందుకు ధన్యవాదాలు' అని ఎమ్మెల్యే వెల్లడించారు.హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలంటే ఈవీలను వాడాలని చెప్పారు. వినియోగం పెరిగేందుకు పెద్ద ఎత్తున సబ్సిడీలు కల్పించాలని.. పార్కింగ్ స్థలాల్లో ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈవీ పాలసీ తీసుకొస్తున్నందుకు ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## పాలమూరు మళ్లీ దివాలా తీసేలా కుట్రలు

-మొదటి పేజీ **తరువాయి:** పాలమూరులో పడావు పడ్డ ప్రాజెక్టులపై గులాబీ పార్టీ సమరభేరీ మోగించింది. ఈ క్రమంలో జూరాల ప్రాజెక్టును మాజీ మంత్రులు నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లతో కూడిన బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం సందర్శించింది. నార్లపూర్ పంప్‌హౌజ్, రిజర్వాయర్, వ్టటెం పంప్‌హౌజ్, కరివెన రిజర్వాయర్లను సందర్శించారు. ప్రాజెక్టులను పడావు పెట్టిన ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఏపీలో రెండు ట్రిబ్యునల్‌లు ఏర్పాటైనా పాలమూరును పట్టించుకోలేదని అన్నారు. జూరాల ప్రాజెక్టు మొత్తం ఎండిపోతుందని శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. యాసంగి పంటలకు జూరాల ఆయకట్టుకు క్రాప్ హాలీడే ఇచ్చారని తెలిపారు. ఈ జూరాల నుంచి 70 టీఎంసీల నీటిని ఎత్తిపోస్తారా అని ప్రశ్నించారు. ఇదేం ప్రభుత్వం? అసలు నీళ్ల మీద సోయి ఉందా అని నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును 90 శాతం పూర్తి చేసుకున్నామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తట్టెడు మన్ను తీయకుండా బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తారా అని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. పాలమూరు మళ్లీ దివాలా తీసేలా కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. పాలమూరును సస్యశ్యామలం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. రాజకీయ కోణంలో చూడకుండా పాలమూరు బాగు చేయాలని సూచించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ 45 టీఎంసీలకు ఒప్పుకోమని తెలిపారు. మా పాలమూరు జిల్లాకు కేటాయించిన నీళ్లు మాకు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు మీరిచ్చిన నీళ్ల కంటే డబుల్ నీళ్లను కేటాయించుకుంటామని తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీలపై దాడులను సహించబోము







-రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య
-సజ్జాపూర్ ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

సంగారెడ్డిజనవరి 6(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

ఎస్సీ, ఎస్టీలపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడుల విషయంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై తప్పనిసరిగా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. కోహిర్ మండలం సజ్జాపూర్ గ్రామంలో ఇటీవల బ్యాగరి రాములు ఇంటి కూల్చివేత ఘటనపై గత నెలలో బాధిత కుటుంబాన్ని కలిసి సంఘటనపై సమగ్ర విచారణ జరిపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంగళవారం సజ్జాపూర్ గ్రామానికి విచ్చేసిన కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య, కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ బాధితుడు బ్యాగరి రాములుకు రూ. 25,000 పరిహార చెక్కును అందజేశారు. అనంతరం ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ బక్కి వెంకయ్య మాట్లాడుతూ బాధితుడికి పరిహారం అందజేయడానికే తాను వచ్చానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలపై దాడుల విషయంలో పోలీస్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, బాధితులకు అండగా నిలవకుండా దాడి చేసిన వారి వైపు నిలవడం సరికాదని వ్యాఖ్యానించారు. గ్రామాల్లో స్నేహపూర్వక వాతావరణాన్ని చెడగొట్టే చర్యలను సహించబోమని, ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితుడికి పూర్తి న్యాయం జరిగే వరకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు, ఆర్డీవో దేవుజా, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ అఖిలేష్ రెడ్డి, ఎంపీడీవో, తహసిల్దార్ సుప్రియ, పోలీస్ అధికారులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్ ను ఘనంగా సన్మానించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం





సంగారెడ్డి (తెలంగాణ పత్రిక )ప్రతినిధి ...జనవరి 06

రాయికోడ్ ఇటీవలే గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన గ్రామ సర్పంచిగా బాలముల రాధాతుకారం మంగళవారం రోజు ప్రాథమిక పాఠశాల రాయికోడ్ నందు ఏర్పాటుచేసిన సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం వారిని ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి మౌలిక వసతులు ఏర్పాటుకు గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్ అందరూ సహాయ సహకారాలు అందించి పాఠశాల విద్యాభివృద్ధికి తోడ్పడాలని వారు నూతన సర్పంచిని ఉద్దేశించి మాట్లాడారు ముమ్మందు పాఠశాల అభివృద్ధికి సహకారాలు అందించాలని వారు ఈ సందర్భంగా కోరారు బాలములో రాధ తుకారం గారు మాట్లాడుతూ పాఠశాలను అభివృద్ధి దిశగా సహకారం చేస్తాను అని పాఠశాలకు కావలసిన వసతులను తీర్చిదిద్దుతానని పాఠశాలకు కావాల్సిన సీసీ కెమెరాలు ఇప్పించడం జరిగింది ముమ్మందు ఇంకా పాఠశాల కావాల్సిన సౌకర్యాలను తీరుస్తానని, తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి టీ. మానేయ గారు, మరియు సర్పంచ్ బలముల రాధా తుకారం, ఉపసర్పంచ్,వార్డ్ మెంబర్స్, పాఠశాల ఉపాధ్యాయులు, సల్మా, తులసి, శోభ, శ్రావణి మరియు సిఆర్పిలు రాజు, దత్తు పాల్గొనడం జరిగింది

# రోడ్డు భద్రత పద్ధతులు పాటించాలి

-ఎస్సై వెంకన్న

చండూర్ తెలంగాణ పత్రిక జనవరి 6





నేషనల్ రోడ్ సేఫ్టీ మంత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం చండూరు హై స్కూల్ లో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను తెలియజేయడం రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన జాగ్రత్తలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ అవేర్నెస్ ప్రోగ్రాంలో విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్ అర్థం, రోడ్డు దాటే సమయంలో పాటించాల్సిన నియమాలు, హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం యొక్క అవసరం, అధిక వేగం వల్ల కలిగే ప్రమాదాలు, మొబైల్ ఫోన్ వాడుతూ వాహనం నడపడం వల్ల వచ్చే నష్టాల గురించి వివరించడం జరిగింది, అలాగే పిల్లలు రోడ్డు మీద నడిచేటప్పుడు మరియు సైకిల్ తొక్కేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా వివరించడం జరిగింది.

## అశ్వారావుపేట నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

-ప్రభుత్వ జూనియర్ కళాశాలల సంఖ్య పెంచాలని డిమాండ్

అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 6, తెలంగాణ పత్రిక.



అశ్వారావుపేట నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రాష్ట్ర అసెంబ్లీలో స్పష్టంగా పేర్కొన్నారు. విద్యాశాఖకు సంబంధించిన అంశాలపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఎమ్మెల్యే వివరించారు. రవాణా సదుపాయాల లేమి, అదనపు ఖర్చులు, భద్రతా సమస్యల కారణంగా చాలామంది విద్యార్థులు చదువును మధ్యలోనే మానేసే పరిస్థితులు నెలకొంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో బాలికల విద్య తీవ్రంగా ప్రభావితమవుతోందని పేర్కొన్న ఎమ్మెల్యే , సరైన విద్యా సంస్థలు అందుబాటులో లేకపోవడం వల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను దూర ప్రాంతాలకు పంపేందుకు వెనుకాడుతున్నారని తెలిపారు. దీని ఫలితంగా ప్రతిభ ఉన్న అనేక మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని అన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు ప్రతి మండలంలో అవసరాన్ని బట్టి కొత్త ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో అందుబాటులోకి వస్తుందని, తద్వారా డ్రాప్‌ఔట్ రేటు గణనీయంగా తగ్గుతుందని ఆయన స్పష్టం చేశారు. విద్య అనేది సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్న ఆయన, గ్రామీణ ప్రాంతాల విద్యను బలోపేతం చేయడమే రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దే మార్గమని అన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గాన్ని విద్యలో ముందంజలో నిలిపేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ఆయన సభలో కోరారు. ఎమ్మెల్యే ప్రసంగానికి పలువురు సభ్యులు మద్దతు తెలపగా, విద్యాశాఖ మంత్రి కూడా ఈ అంశంపై సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. నియోజకవర్గంలో విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధికి త్వరలో తగిన నిర్ణయాలు తీసుకునే అవకాశముందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేసిన ఈ డిమాండ్‌కు నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యాభివృద్ధి దిశగా ఇది ఒక కీలక అడుగుగా మారుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కొత్త ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా బంద్ పిలుపు

భిక్కనూరు,జనవరి 06 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )



భిక్కనూర్ మండల పరిధిలో కొత్త ఫార్మా కంపెనీ స్థాపనకు వ్యతిరేకంగా మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ పెద్దమల్లారెడ్డి గ్రామ ప్రజలు బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ బంద్ జనవరి 7 (బుధవారం) నాడు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జరగనుంది. గ్రామ సర్పంచ్ కోడూరి సాయాగౌడ్ నాయకత్వంలో గ్రామ పాలకవర్గం, యువత, కుల సంఘాలు, ప్రజా ప్రతినిధులు , చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, "ప్రస్తుతం ఉన్న ఫ్యాక్టరీల వల్ల గ్రామ ప్రజల ఆరోగ్యం, పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటోంది. కొత్తగా ప్రతిపాదిస్తున్న కంపెనీ ఏర్పడితే భవిష్యత్తు తరాలకు విపరీతమైన నష్టం ఎదురవుతుంది. కాబట్టి మనం ఒకటిగా వచ్చి దీన్ని అడ్డుకోవాలి" అని అన్నారు.ప్రజా చైతన్యానికి పిలుపుబంద్ రోజు ఉదయం నుండే గ్రామంలోని అన్ని వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా మూసివేయబడుతుందని, అన్ని రాజకీయ పార్టీలు పక్షపాతం లేకుండా ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని గ్రామ నాయకులు సూచించారు. కాచాపూర్, అయ్యవారిపల్లి, మలుపల్లి, కంచర్ల వంటి సమీప గ్రామాల ప్రజలను కూడా చైతన్యపరచి, కలసి నిరసన తెలిపేందుకు ప్రణాళిక రూపొందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భేటీకి రానున్నందున, గ్రామ ప్రజల తరపున పర్మిషన్ రద్దు చేయాలంటూ వినతిపత్రం అందజేయనున్నారు.గ్రామ ప్రజలు "మన ఊరుమన ఆరోగ్యంమన భవిష్యత్తు" అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణకు ఏకతాటిపైకి రావాలని పిలుపునిస్తున్నారు.

## బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు

-"ప్రజల అభిష్టాల కోసమే మా పోరాటం" అందే మహేందర్ రెడ్డి



భిక్కనూరు,జనవరి 06 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

భిక్కనూరు మండలంలో రేపు జరుగనున్న బంద్‌కు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. ప్రజలు పర్యావరణాన్ని కాపాడేందుకు ముందుకు వస్తుండగా, పార్టీ వారి పక్షాన నిలుస్తుందని పార్టీ సీనియర్ నాయకుడు అందే మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు."ప్రజల ఆనందం, ఆరోగ్యం, భవిష్యత్తు కంటే పైగా ఏ ప్రాజెక్ట్ ఉండదు. ప్రజల అభిష్టాల కోసమే మేము పని చేస్తాము," అని ఆయన తెలిపారు. పర్యావరణానికి హాని చేసే పరిశ్రమలను బీఆర్ఎస్ పార్టీ ముక్తకంఠంతో ఖండిస్తున్నదని ఆయన ప్రకటించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాజీ సర్పంచ్ తునికి వేణు, మాజీ ఉపసర్పంచ్ బోడ నరేష్ భిక్కనూరు మనందరి బాధ్యత," అని వారు వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో బి,ఆర్,ఎస్, పార్టీ పట్టణ అధ్యక్షులు అంబల్ల మల్లేశం, ఆర్.టి.ఐ జిల్లా ప్రతినిధి గంగల రవీందర్, వార్డు సభ్యుడు కర్రోళ్ల రాజు, మాజీ ఎంపీటీసీ సరస్వతి ప్రభాకర్, మాజీ వార్డు సభ్యుడు బసగళ్ల చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నూతన అంగన్వాడి భవనాలు నిర్మించాలి ఎమ్మెల్యే జారే

-అంగన్వాడీ నూతన భవనాలు, మండల కేంద్రాల్లో ప్రాజెక్ట్ కార్యాలయాల ఏర్పాటుకు అసెంబ్లీలో ఎమ్మెల్యే జారె రాజ్ ఆదినారాయణ ప్రసంగం



తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 6

ఎమ్మెల్యే జారె ఆదినారా యణ అసెంబ్లీలో మహిళా శిశు సంక్షేమ శాఖకు సంబంధించిన అంశాలపై జరిగిన చర్చలో ప్రసంగించారు ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ కేంద్రాలు సరైన భవనాలు లేక ఇబ్బందులు పడుతున్నాయని సభ దృష్టికి తీసుకువచ్చారు చిన్నారులు గర్భిణీలు బాలింతలకు అందాల్సిన పోషకాహారం ప్రాథమిక సంరక్షణ మెరుగ్గా అందాలంటే ప్రతి గ్రామంలో సౌకర్యవంతమైన నూతన అంగన్వాడీ భవనాలు నిర్మించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు ప్రస్తుతం అద్దె భవనాలు శిథిలావస్థలో ఉన్న కేంద్రాల వల్ల సేవలపై ప్రభావం పడుతోందని వివరించారు. అదేవిధంగా అంగన్వాడీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి మండల కేంద్రాల్లో ప్రత్యేకంగా ప్రాజెక్ట్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు దీనివల్ల పర్యవేక్షణ మెరుగుపడి సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు అందుతాయని తెలిపారు.

## టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా దేరంగుల శేఖర్

తెలంగాణ పత్రిక కల్వకుర్తి నియోజకవర్గం



కల్వకుర్తి నియోజకవర్గం చారగొండ మండలం చంద్రయన్ పల్లి గ్రామానికి చెందిన న్యాయవాది దేరంగుల శేఖర్ తెలంగాణ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్తగా గతంలో ఎన్ ఎస్ యు ఐ ఉస్మానియా యూనివర్సిటీ ప్రెసిడెంట్ గా చేయడం జరిగింది, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్నారు. ఈ మేరకు టిపిసిసి లీగల్ సెల్,మానవ హక్కుల, ఆర్టి విభాగం చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.న్యాయవాది దేరంగుల శేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేస్తూ చేస్తున్నట్లు తెలిపారు,లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ పదవిని న్యాయం చేస్తానని,నాకు సహకరించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,ఎంపీ మల్లురవి, సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జాగృతి మిత్ర బృందం నూతన కార్యవర్గం ఎన్నిక



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 6

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల జాగృతి మిత్ర బృందం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా వంగ రాంచంద్రం గౌరవ అధ్యక్షులుగా శనిగరం పురుషోత్తం ప్రధాన కార్యదర్శిగా దేవసాని కృష్ణ కోశాధికారిగా శనిగరం బాలరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు రామచంద్ర మాట్లాడుతూ జాగృతి మిత్ర బృందం అధ్యక్షులుగా తనకు అవకాశం కల్పించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో సభ్యులు ఎర్ర శ్రీనివాస్, బాల కిషన్, వెన్ను నవీన్, రాములు, రాజిరెడ్డి, శ్యామ్, రాంచంద్రం, నాగరాజు, భాస్కర్, దుర్గాజీ తదితరులు పాల్గొన్నారు.ఎ

## మాజీ ఎమ్మెల్యే బిక్షపతియాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేత అల్లూరి

కూకట్‌పల్లి జనవరి 6 (తెలంగాణ పత్రిక)



శేరిలింగంపల్లి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మారబోయిన బిక్షపతియాదవ్ జన్మదినోత్సవం సందర్భంగా మంగళవారం మేడ్చల్ జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రామరాజు మాట్లాడుతూ, ఎమ్మెల్యేగా బిక్షపతియాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కితాబిచ్చారు. బస్తీలు, కాలనీలలో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేసిన ఘనత బిక్షపతియాదవ్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు డి.నర్సింగ్ రావు, రాంరెడ్డి, చింతపంటి భూమయ్యతోపాటు పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.ఎ

## ఎమ్మెల్యే కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలిపిన సత్తిబాబు

కూకట్‌పల్లి జనవరి 6 (తెలంగాణ పత్రిక)



కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ కు చెందిన సత్తిబాబు, సత్యనారాయణ ప్రభృతులు మంగళవారం క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన ఆంగ్ల సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ, నియోజకవర్గం ప్రజల జీవితాల్లోకి నూతన సంవత్సరం సరికొత్త వెలుగులు తీసుకురావాలని ఆకాంక్షించారు. సత్తిబాబు, సత్యనారాయణ మాట్లాడుతూ, నియోజకవర్గం ప్రజలతోపాటు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# గీతంను సందర్శించిన డీపీవీ విద్యార్థులు





పటాన్చెరు నియోజకవర్గం జనవరి 6 తెలంగాణ పత్రిక

గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఇటీవల ఐఐటీ హైదరాబాదు ప్రాంగణంలోని డీపీవీ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల కోసం ఒక ఆసక్తికరమైన ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించింది. వాస్తుశిల్పం, డిజైన్ ప్రపంచానికి సంబంధించిన విజ్ఞానదాయన పరిచయాన్ని అందించింది. పాఠశాల విద్యా విజ్ఞాన కార్యక్రమాలలో భాగంగా, డీపీవీలోని 10, 11, 12 తరగతులకు చెందిన 58 మంది విద్యార్థులు, మరో ముగ్గురు అధ్యాపకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్శనలో భాగంగా, పలు ముఖాముఖి కార్యక్రమాలు, ఎగ్జిబిషన్లు, విద్యార్థులు చేపట్టిన పలు ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఇవి గీతంలోని విద్యా వాతావరణం, సృజనాత్మక సంస్కృతిని వెల్లడించాయి. స్టూడియో ఆధారిత అభ్యాసం, డిజైన్ ఆలోచన, అంతర్ విభాగ విధానాలతో సహా ఆర్కిటెక్చరల్ విద్య యొక్క ప్రధాన అంశాలను ఆర్కిటెక్చర్ అధ్యాపకులు, విద్యార్థి రాయబారులు పరిచయం చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్. శ్రుతి గాల్లి నిర్వహించిన మందాల కార్యశాల ఈ పర్యటనకే తలమానికంగా నిలిచింది. లయబద్ధమైన సంగీతం నేపథ్యంలో స్టూడియో వాతావరణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యశాల విద్యార్థులను నమూనా తయారీ, కూర్పు, దృశ్య వ్యక్తీకరణను అన్వేషించేలా ప్రోత్సహించింది. అదే సమయంలో అవగాహన, సృజనాత్మక వాతావరణాన్ని కూడా పెంపొందించింది. అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆర్. స్నిగ్ధా రాయ్, ఆర్. శృతి గాల్లి, విద్యార్థి రాయబారులు మౌన్య, వేదాంశ్ ఫెయిత్, అరిత్ర తదితరులు డీపీవీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆర్కిటెక్చర్ లో కెరీర్ అవకాశాలు, ప్రాంగణ జీవితం, సమస్యల పరిష్కారంలో సృజనాత్మకత యొక్క ప్రాముఖ్యతకు సంబంధించిన ప్రశ్నలకు వారు సమాధానాలు ఇచ్చారు. గీతం ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తీరు, ముఖాముఖి సంభాషణలను డీపీవీ బృందం ప్రశంసించింది. ఆర్కిటెక్చర్, డిజైన్ లో కెరీర్ అవకాశాలను అన్వేషించడానికి ఈ పర్యటన ప్రేరణను ఇచ్చినట్టు వారు అభిప్రాయపడ్డారు.

## వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు ఘన సన్మానం

అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 6, తెలంగాణ పత్రిక.



అశ్వరావుపేట నియోజకవర్గం, అన్నపురెడ్డిపల్లి మండలం, యర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పెద్దిరెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ నాగభూషణం, ఉప సర్పంచ్ వేముల నరేష్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్న వారి సేవలకు గుర్తింపుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో సర్పంచ్, ఉప సర్పంచ్‌లు కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. ముఖ్యంగా గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి ఎప్పటికప్పుడు సహకరిస్తూ వైద్య సిబ్బందికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. గ్రామంలోని ఇద్దరు యువ నాయకులు అభివృద్ధి దిశగా నిరంతరం శ్రమించడం అభినందనీయమని అన్నారు. అలాగే, గ్రామ ప్రజల ఆరోగ్య అవసరాలను మరింత మెరుగ్గా తీర్చేందుకు ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి గ్రామ పాలకవర్గం సహకారం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ నాగభూషణం, ఉప సర్పంచ్ వేముల నరేష్‌లు మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆరోగ్యమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయడం వల్ల గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పలువురు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొని సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు అభినందనలు తెలిపారు.

## గ్రామపంచాయతీలో పనిచేస్తున్న వర్కర్ ను తొలగించడం పట్ల గ్రామస్తుల నిరసన

మాడ్గులపల్లి/నల్గొండ/జనవరి 6:(తెలంగాణ పత్రిక):-



కల్వలపాలెం గ్రామపంచాయతీలో గత 30 సంవత్సరాలుగా ఎంపీడబ్ల్యు వర్కర్ గా పనిచేస్తున్న దాసరి నర్సయ్య అను వ్యక్తిని ఎలాంటి కారణం లేకుండా రాజకీయ కోణంలో వారికి గత 14 నెలలుగా జీతం ఇవ్వక పోగా ఈరోజు నూతనంగా ఏర్పడిన పాలకవర్గం సర్పంచ్ వారిని విధుల నుంచి తొలగించి తీర్మానం చేయడం జరిగింది. అందుకు నిరసనగా గ్రామస్తులు మరియు దాసరి నర్సయ్య కుటుంబ సభ్యులు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో గత 30 సంవత్సరాలుగా వారు పంపు ఆపరేటర్ గా పని చేస్తున్నారు. రాజకీయ దురుద్దేశంతో ఈరోజు నూతనంగా ఏర్పడిన గ్రామ పాలకవర్గం వారిని తొలగించడం వారి కుటుంబానికి తీరని అన్యాయం చేయడం పట్ల తీవ్ర అసంతృప్తి వెల్లడించారు. తిరిగి వారిని విధుల్లోకి తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోకల రాజు, మాజీ సర్పంచ్ గడ్డమీది సైదులు, ప్రస్తుత వార్డ్ మెంబర్లు కేసానీ పూర్ణయ్య, పొనుగోటి అరుణ, నాంపల్లి సరిత, చిట్యాల విమలమ్మ, మరియు నాంపల్లి జగన్, కేసాని రంగారావు, చింతకాయల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో 2026 కాలమానిని ఆవిష్కరణ

– హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్, నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా కాలమానిని ఆవిష్కరణ

మాడుగులపల్లి/నల్గొండ/జనవరి 6:(తెలంగాణ పత్రిక):-



ఈరోజు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆగా మోత్కూర్ యందు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వై వినోద్ కుమార్ పి ఆర్ టి యు టి ఎస్ 2026 కాలమానిని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం టిఆర్టియు అధ్యక్షులు మద్దిరాల నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ముందుండి పరిష్కరించే ఏకైక సంఘం మన పిఆర్టియు అని ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించటానికి పిఆర్టియు కృషి చేస్తుందని తెలియజేస్తూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది గత కొన్ని సంవత్సరాల నుంచి మండలంలోని ఉండే ఉపాధ్యాయ సమస్యలన్నిటిని పరిష్కరించి ఉపాధ్యాయులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పిఆర్టియు అధ్యక్షులు శ్రీమద్దిరాల నిరంజన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, అంకెపాక నాగయ్య, వెంకట్ రెడ్డి, అనంతరెడ్డి, జనార్ధన్, ఆనంద్ కుమార్, బ్లెందినా, సువర్ణ, శిరీష, వెంకన్న, సైమన్, రాజేశ్వర్ రెడ్డి, రేణుక, శారద ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు...

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గంలో రాజన్న సిరిసిల్ల యువకుడు

ఇల్లంతకుంట జనవరి 6 తెలంగాణ పత్రిక



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర 44వ మహాసభలు ఈ నెల 3, 4, 5 తేదీల్లో ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన మంద వంశీకృష్ణను ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రావుల కృష్ణ నియమించారు. మంద వంశీకృష్ణ గతంలో ఇల్లంతకుంట మండల కన్వీనర్‌గా, సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యదర్శిగా పనిచేస్తూ విద్యారంగానికి సంబంధించిన పలు సమస్యలపై ఉద్యమాలు నిర్వహించారు. విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులను జాతీయ భావన వైపు నడిపిస్తూ, విద్యారంగ సమస్యలతో పాటు స్థానిక సమస్యలపై కూడా పోరాటం చేస్తానని ఆయన పేర్కొన్నారు. వంశీకృష్ణ నియామకంపై ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు

# ఆర్ బి ఎస్ కే ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

**- వీణవంక జి జె సి ప్రిన్సిపల్ రాజిరెడ్డి..**

**వీణవంక ప్రతినిధి, జనవరి 5 ( తెలంగాణ పత్రిక).**





ప్రభుత్వ జూనియర్ కళాశాల వీణవంక యందు మంగళవారం ఆర్బిఎస్కేజమ్మికుంట వైద్యాధికారుల చేతవిద్యార్థులకు వైద్య పరీక్షలుచేశారు. వైద్య బృందమైన డాక్టర్ అభిలాష్ రెడ్డి ఫార్మసిస్టు రసమయి, ఏఎన్ఎం సరళ ఆధ్వర్యంలో ఇట్టి పరీక్షలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి పాల్గొన్నారు.వైద్య పరీక్షలందు విద్యార్థులకు చర్మ సంబంధమైన, దంత సంబంధమైన రక్తహీనత సంబంధించిన పిల్లలను గుర్తించి వారికి తగిన సలహాలు ఇచ్చి మందులు పంపిణీ చేశారు.అంతేకాకుండా బిఎంఐ కొరతను సైతం పరీక్షించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఇలాంటి వైద్య పరీక్షలు నిర్వహించడం వల్ల పిల్లల యొక్క ఆరోగ్య పరమైన లోపాలను గుర్తించడం జరుగుతుందని మానసికంగా ఎదిగే అవకాశం ఉంటుందని పిల్లలు ఆరోగ్యపరమైన లోపాలను గుర్తించినట్లయితే చదువులో మంచిగా రాణిస్తారని దేశ భవిష్యత్తు కూడా ఆరోగ్యపరమైన విద్యార్థుల చేతిలో ఉంటుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె రాజిరెడ్డి, గ్రంథపాలకుడు ఎన్. రామ్ మోహన్, అధ్యాపకులు కత్తెరశాల, రవీందర్, సుమలత, శోభన్ బాబు, కరుణ, జైపాల్ రెడ్డి, కల్పన స్వప్న లతో పాటు అధ్యాపకేతర సిబ్బంది ఎండీ జమీల్, రాజశేఖర్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో మాక్ పార్లమెంట్, దద్దరిల్లిన లోక్ సభ సమావేశం

**-విద్యారంగంపై వాడి వేడిగా చర్చలు**

**-ప్రజా ప్రతినిధులుగా విద్యార్థుల అనుకరణ, ప్రశంస, అభినందనీయం**

**-ఎండి. సలీం షరీఫ్ మండల విద్యాధికారి కోదాడ**

**కోదాడ : జనవరి 06(తెలంగాణ పత్రిక)**






పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడలో విద్యార్థులతో మాక్ పార్లమెంట్ సభ సమావేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ మాట్లాడుతూ. మోడల్ మాక్ పార్లమెంట్ నిర్వహణ విద్యార్థుల వేషధారణ,విద్యార్థుల నిర్వహణ తీరు, ప్రశంసనీయం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులతో చట్టసభలు నిర్వహణ ద్వారా సమకాలీన సమస్యలు, చట్టాల తయారీ పట్ల, ప్రజా ప్రతినిధుల సభల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. వివిధ పాత్రలు ప్రొటెం స్పీకర్ ,స్పీకరు, ప్రధానమంత్రి, ప్రతిపక్ష నాయకులు, మంత్రులు, ఎంపీలు, బాడీగార్డ్స్, రికార్డ్ సిబ్బంది గా అనుకరణ చేసిన విద్యార్థులను అభినందించినారు. మాక్ పార్లమెంటులో భాగంగా స్పీకర్ ఎన్నిక, ప్రశ్నోత్తరాల సమయం నిర్వహణ, బిల్లులు ప్రవేశపెట్టడం, సమకాలీన సమస్యలపై చర్చలు, అధికార, స్వపక్షం వాదోపవాదనలు, వాడి వేడి చర్చలు, పోడియం దగ్గరికి దూసుకు రావడం, బిల్లు పేపర్లను చించి విసిరివేయడం, సభ నిర్వహణకు స్పీకర్ పడిన పాట్లు, వాస్తవ పార్లమెంట్లో లోకసభ నిర్వహణ తీరును తలపించింది, విజిటర్స్ గ్యాలరీలో కూర్చున్న ఉపాధ్యాయులు విద్యార్థులు మాక్ పార్లమెంటు నిర్వహణ పట్ల చప్పట్లతో హర్షధ్వానాలు తెలియజేసినారు. విద్యా బిల్లు ఆమోదం పొందిన తర్వాత స్పీకరు సభను నిరవధికంగా వాయిదా వేయడంతో కార్యక్రమం ముగిసినట్లుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. లింగయ్య, కార్యక్రమ నిర్వాహకులు సాంఘిక శాస్త్ర శాఖ ఉపాధ్యాయులు కరుణ, కందిమల్ల రవి, బడుగుల సైదులు,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్ డి ఆర్ యూరియా గోడౌన్ ని పరిశీలించిన.... జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

**మిర్యాలగూడ ప్రతిని//జనవరి 6:(తెలంగాణ పత్రిక):-**





నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండల పరిధిలోని తుంగపాడు గ్రామంలో గల ఎన్ డి ఆర్ యూరియా గోడౌన్ మరియు ఎన్ డి సి ఎం ఎస్ ఎరువుల దుకాణాన్ని మంగళవారం రోజు నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తొ కలిసి తనిఖీ చేయడం జరిగింది. అనంతరం స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి, యూరియా అందుబాటులో ఉందా లేదా అని పరిశీలించడం జరిగింది. రైతులతో మాట్లాడుతూ యూరియా ప్రతి ఒక్క షాపులో అందుబాటులో ఉంటుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మరియు యూరియా యాప్ పనితీరును కూడా అడిగి తెలుసుకోవడం జరిగింది. ఎరువుల దుకాణం దారులతో మాట్లాడుతూ రైతులకు కావలసిన ఎరువులను అందుబాటులో ఉంచాలని బ్లాక్ మార్కెట్కు తరలించినట్లయితే కఠిన చర్యలు తీసుకోబడతాయని వారు హెచ్చరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా వ్యవసాయ అధికారి, మండల వ్యవసాయ మిర్యాలగూడ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# జన్నారంలో ఫాస్ట్ ఫుడ్ మాఫియా: చికెన్ పేరుతో పిండి ముద్దలు.. ప్రజల ప్రాణాలతో చెలగాటం!

**తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ జనవరి 6:**








మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో వెలుస్తున్న చైనీస్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు సామాన్య ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. అధిక లాభాల కోసం యజమానులు నిబంధనలను తుంగలో తొక్కి, నాణ్యత లేని పదార్థాలతో ప్రజల ఆరోగ్యాన్ని గుల్ల చేస్తున్నారు. చికెన్ రైస్, నూడుల్స్ పేరుతో విషాన్ని వడ్డిస్తున్న వైనంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**చికెన్ పేరుతో 'స్కిన్' మాయాజాలం.. నల్లటి ఆయిల్‌తో అనారోగ్యం!**

ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో అసలైన చికెన్ ముక్కలకు బదులుగా చికెన్ స్కిన్ (చర్మం)ను మైదా పిండిలో కలిపి వేయించి, దాన్నే చికెన్ ముక్కలుగా నమ్మిస్తున్నారు. దీనికి తోడు రుచి కోసం మోతాదుకు మించి 'టెస్టింగ్ సాల్ట్' ఉపయోగిస్తూ ప్రజలను రోగాల బారిన పడేస్తున్నారు. ఇక వంటకు వాడుతున్న నూనె పరిస్థితి మరీ ఘోరం. ఒక్కసారి వాడిన ఆయిల్ నల్లగా మారినా, దాన్ని పదే పదే మరిగిస్తూ అదే ఆయిల్‌ను ఫుడ్‌లో కలుపుతున్నారు. ఈ కలుషిత ఆహారం తిని ఇప్పటికే చాలా చోట్ల ఫుడ్ పాయిజన్ అయి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నా, ఇక్కడి సెంటర్ల నిర్వాహకుల్లో మార్పు రాకపోవడం గమనార్హం.

**'న్యూ స్వాద్' సెంటర్ యజమాని బరితెగింపు: ఉప సర్పంచ్‌కే ఎదురుసమాధానం!**

మంగళవారం రోజున జన్నారంలోని 'న్యూ స్వాద్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్' లో జరిగిన ఘటనే ఇందుకు నిదర్శనం. కవ్వాల్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ నల్ల తెగల విష్ణు సదరు సెంటర్‌లో చికెన్ నూడుల్స్ ఆర్డర్ చేయగా, అందులో చికెన్ కు బదులుగా కేవలం పిండి ముద్దలే కనిపించాయి. దీనిపై యజమాని రమేష్‌ను వివరణ కోరగా.. "మేము ఇంతే ఇస్తాం, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో.. నా దగ్గరే కాదు ఎక్కడైనా ఇలాగే ఉంటుంది" అంటూ అత్యంత నిర్లక్ష్యంగా, అహంకారంతో సమాధానం ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. ఒక ప్రజా ప్రతినిధికే ఇలాంటి సమాధానం ఇస్తే, ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**నిబంధనలకు పాతర.. గృహ వినియోగ సిలిండర్ల వాడకం!**

కేవలం ఆహార నాణ్యతలోనే కాకుండా, ఇతర నిబంధనల ఉల్లంఘనలోనూ ఈ సెంటర్లు ముందున్నాయి. వాణిజ్య అవసరాల కోసం కమర్షియల్ సిలిండర్లు వాడాల్సి ఉండగా, తక్కువ ధరకు వస్తున్నాయని గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను యథేచ్ఛగా వాడుతున్నారు. అధికారుల కళ్ల ముందే ఇంత జరుగుతున్నా ఎవరూ పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజలు నిలదీస్తున్నారు.

**అధికారుల ఉదాసీనత.. వెల్లువెత్తుతున్న డిమాండ్లు!**

పాఠశాల, కళాశాల విద్యార్థులు ఈ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు ఎక్కువగా అలవాటు పడి ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్నారు. జిల్లా స్థాయి అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు తక్షణమే స్పందించి జన్నారం మండలంలోని అన్ని ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించాలని, నాణ్యత పాటించని సెంటర్లను సీజ్ చేసి యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి అధికారులు గురికాక తప్పదని హెచ్చరిస్తున్నారు.

## పాడి పశువులే రైతుల పాలిట కామదేనువులు

**-వీణవంక పశువైద్యాధికారి శ్రీకాంత్..**



**వీణవంక ప్రతినిధి, జనవరి 5 ( తెలంగాణ పత్రిక ).**

వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భ కోశ వ్యాధి నివారణకు పశు వైద్య శిబిరాన్ని, పశుసంవర్ధక శాఖ మంగళవారం సంయుక్తంగా నిర్వహించింది. ఈ శిబిరంలో పశువులలో ఎదురయ్యే గర్భకోశ వ్యాధులకు, దూడలకు నట్టల వ్యాధి నివారణకు మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్, ఉప సర్పంచ్ మ్యాక శ్రీనివాస్ లు పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. పశు వైద్య శిబిరంలో గ్రామంలోని 80 పశువులకు గర్భ కోసం నివారణ చికిత్స ,40 లేగ దూడలకు నట్టల నివారణ మందుల పంపిణీ చేసి, 25 పశువులకు సాధారణ చికిత్స చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు శ్రీకాంత్, అభిలాష్రెడ్డి, గోపాలమిత్రులు రాజేందర్, బాపూరావు, సురేష్, శంకర్, అజయ్, పశు పోషకులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలి

**- ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్**



**ముధోల్:06డిసెంబర్( తెలంగాణ పత్రిక ):**

విద్యార్థులు కష్టపడి చదివి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని మోహన్ రావు ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావు పటేల్ అన్నారు. మంగళ వారంమండల కేంద్రమైన ముధోల్ లోని బాలుర, బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సెకండరీ పాఠశాల, శ్రీ సరస్వతి శిశు మందిర్,ర బింద్ర పాఠశాలలో పదవ తర గతి విద్యార్థులకు స్థానిక నాయకులతో కలిసి స్టడీ మెటీరియల్ అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో మంచి విద్యాబుద్ధులు నేర్చుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు నేర్పించే పాఠాలను శ్రద్ధతో విని ఉన్నత విద్యావంతులుగా ఎదగాల న్నారు. విద్యార్థులు ఫోన్ ల కు దూరంగా ఉండాలన్నారు. కష్ట పడి కాకుండా ఇష్టపడి చదివి తే మంచి ఫలితాలు సాధించవ చ్చున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ షబానా బేగం ఎజాజ్ ఉద్దీన్, ఉప సర్పంచ్ కోరి లావణ్య సాయినాథ్, పిఎ సిఎస్ డైరెక్టర్ సుదర్శన్,మాజీ ఎంపిపి సుభాష్ యాదవ్, నాయకులు సోమేశ్ పటేల్, పోతన్న,ఇమ్రాన్, షామి మ్,పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, అధ్యాపకులు, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఇరుముడి మహోత్సవం లో పాల్గొన్న కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు.



**కోదాడ : జనవరి 06(తెలంగాణ పత్రిక)**

ఇరుముడి మహోత్సవం ప్రత్యేక పూజ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు మంగళవారం కోదాడ శ్రీరంగాపురం అభయాంజనేయ స్వామి దేవాలయంలో కమిటీ సభ్యుడు కుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి మహోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్నేని వెంకటరత్నం బాబు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇరుముడిని స్వామివారికి సమర్పించి భక్తులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కుర్రి గోపయ్య, గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మల్లు వెంకటరెడ్డి జెసిబి, జై హనుమాన్ ఇండస్ట్రీస్ అధినేత బొలిశెట్టి రాము, దేవాలయ వైస్ చైర్మన్ చిత్తలూరు వెంకటేశ్వర్లు, మల్లు నాగిరెడ్డి, మల్లు రోహిత్ రెడ్డి, సిరంశెట్టి వెంకటేశ్వర్లు, మల్లెబోయిన శ్రీనివాస్, బోడ శివలింగయ్య, అవిరే వెంకటేశ్వర్లు, శంకర్ మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాప్ వేలంతో సర్వత్రా విమర్శలు




గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 6

ఇటీవలే పలు గ్రామాల్లో నూతన సర్పంచ్లు బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. రిజిస్టర్‌లో తొలి సంతకం చేసిన కొందరు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సాధిస్తూ ముందుకు వెళ్తున్నారు. కొంతమంది సర్పంచ్లు గ్రామాల్లో మద్యపానానికి వ్యతిరేకంగా తీర్మానాలు చేస్తూ మద్యపాన రహిత తీర్చిదిద్దడానికి ముందడుగు వేస్తున్నారు అందుకు భిన్నంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో బెల్ట్ షాపు ను బహిరంగ వేలం నిర్వహించడం చర్చనీయంగా మారింది. మద్యం విక్రయాలు ఇప్పుడు.. ఏకంగా బాహాటంగా విక్రయించుకోవడానికి అవకాశం కల్పించే తాజా చర్యలు ఉన్నట్లుగా విమర్శలొస్తున్నాయి. గ్రామంలో బెల్ట్ షాపు ఓపెన్ చేసేందుకు బహిరంగ వేలం నిర్వహించినట్లుగా తెలుస్తోంది. ఆ మేరకు గ్రామంలోని నడిబొడ్డున ఆంజనేయ స్వామి టెంపుల్ వద్ద వేలంపాడగా , వేలం పాటలో చివరకు ఓ వ్యక్తి రూ.3 లక్షల 57 వేలకు చేజిక్కించుకున్నట్లుగా అత్యంత విశ్వసనీయ సమాచారం. దీనిపై గ్రామస్తుల నుంచి ఆందోళన వ్యక్తం అవుతున్నా, వారు బయటకు వచ్చే పరిస్థితి లేదు. ఎవరైనా ముందుకొస్తే ఇబ్బందులకు గురవుతామన్న ఆందోళన వారిలో కనిపిస్తోంది. మద్యనిషేధాన్ని ప్రోత్సహించి.. అందుకు అనువైన చర్యలు తీసుకొని గ్రామాన్ని ఆదర్శంగా నిలుపాల్సింది పోయి.. బెల్ట్ షాపులకు వేలం పాడడం ఏమిటంటూ.. సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

## సి ఎం సహాయనిధి ని అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు




జహీరాబాద్ ప్రతినిధి జనవరి 6(తెలంగాణ పత్రిక)

ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జహీరాబాద్ పట్టణం శ్రీ రామ్ నగర్ కాలనీ కి చెందిన మడపతి స్వరూప అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 2,00,000/-(రెండు లక్షల రూపాయల) మంజూరు చేయించి ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారురాలుకు అందజేసిన జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు ఈ సందర్భంగా లబ్ధిదారురాలు వారి కుటుంబసభ్యులు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజి పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్ సీనియర్ నాయకులు ప్రభు ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప,హౌసింగ్ బోర్డు వార్డ్ అధ్యక్షులు వెంకటేశం ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు

## భీమా రంగంలో 100% ఎఫ్‌డీఐ దేశానికే ప్రమాదం.

భీమా రంగంపై విదేశీ గుత్తాధిపత్యమా? ఎస్ఎస్. శ్రీనివాసరావు ధ్వజం

కోదాడ : జనవరి 06(తెలంగాణ పత్రిక)



దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న భీమా రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి ఇవ్వడం అత్యంత విచారకరమని ఆల్ ఇన్సూరెన్స్ అసోసియేషన్ నాయకులు ఎస్ఎస్. శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం కోదాడలో ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈ నిర్ణయం వల్ల దేశీయ పొదుపు నిధులు విదేశీ కంపెనీల పరమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, విదేశీ కార్పొరేట్ శక్తులకు రెడ్ కార్పెట్ వేయడం వల్ల దేశ భద్రతకు, సామాన్యుల పాలసీల భద్రతకు ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు.సామాన్య ప్రజల నమ్మకానికి చిహ్నమైన భీమా రంగాన్ని లాభాపేక్ష కలిగిన విదేశీ సంస్థలకు అప్పగించడం వల్ల పాలసీదారుల ప్రయోజనాలు దెబ్బతింటాయని అన్నారు. ఈ నిర్ణయం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ పునరలోచన చేసి వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# త్వరలో పాఠశాలకు నూతన వంట గది

సర్పంచ్ పోరిక సరిత.

ఏటూరునాగారం ఐటిడిఎ (ములుగు) జనవరి 6తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

కోయగూడ గ్రామ పంచాయతీ లోని రాంనగర్ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థుల కి వంట గది లేక మధ్యాహ్నం భోజనం వండే కార్మికుల కష్టాలు చూసిన గ్రామ సర్పంచ్ ప్రతి ఏటా వారు వర్షం లో, ఎండ లో వండుతున్నారు, ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నూతన వంట గది నిర్మాణానికి మంజూరు చేయిస్తానని అన్నారు.ఉఇట్టి కార్యక్రమం 3వార్డ్ సభ్యులు గద్దె జయకృష్ణ, ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్, టీచర్ వీర భద్రం, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





నీటి సమస్య ను పరిష్కరిస్తాం.

సర్పంచ్ పోరిక సరిత.

కోయగూడ గ్రామ పంచాయతీ లో రాంనగర్, లంబాడి తండా, పప్కాపూర్ గ్రామాలలో 20 రోజుల లో మంచి నీటి పైప్ లైన్, గెట్ వాల్స్, మిషన్ భగీరథ పైప్ లైన్ సమస్య పరిష్కరిస్తానని అని అన్నారు, గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను విడతల వారిగా పరిష్కారం చెయ్యాలని సిబ్బంది కి సర్పంచ్ పోరిక సరిత సూచించారు.ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యులు గద్దె జయకృష్ణ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా రూపకల్పనలో ఎలాంటి తప్పిదాలు ఉండకూడదు

-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం ఐటిడిఎ (ములుగు) జనవరి 6 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

పొర్పట్లులేని తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్లో పురపాలక తుది ఓటరు జాబితారూపకల్పనపై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ కు సంబంధించి అభ్యంతరాల పై చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా



స్వచ్ఛత ఖచ్చితత్వం ప్రజాస్వామ్యానికి కీలకమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా, అర్హత లేని పేర్లు తొలగించే ప్రక్రియలో రాజకీయ పార్టీలు నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని కోరారు. ఓటరు నమోదు, మార్పులు, తొలగింపుల



పై అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులో సమర్పించాలని, ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జనగాం సంపత్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి డివిజన్‌లో ఘనంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. జన్మదిన వేడుకలు

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 06,(తెలంగాణ పత్రిక)

గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి. జన్మదిన వేడుకలు డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీల్లో అభిమానులు, నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు తమ అభిమాన నాయకుడికి భారీ పూలమాలలు వేసి,శాలువాలు కప్పి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వాడవాడల్లో చిన్నా పెద్దా తేడా లేకుండా మహిళలు, యువత, వృద్ధులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్, ప్రత్యేకంగా హాజరై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, కి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. నానక్‌రామ్‌గూడ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్, ఆధ్వర్యంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేపీ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ జన్మదిన వేడుకలు టీఎన్‌జీవోస్ కాలనీ, గౌలిదొడ్డి, మంజీరా



డైమండ్ హైట్స్, అపర్ణ సైబర్ జోన్, నల్లగండ్ల విలేజ్, గోపనపల్లి, గోపనపల్లి తండా, కేశవ్ నగర్, ఖాజాగూడ, రాయదుర్గం, జీపీఆర్ఏ క్వార్టర్స్, ఎన్టీఆర్ నగర్ తదితర ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మాట్లాడుతూ, తనపై ప్రజలు చూపిస్తున్న అపారమైన ప్రేమకు, నమ్మకానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదాలే తనకు శక్తి, ప్రేరణ అని పేర్కొంటూ, ప్రజల అవసరాలను తీర్చడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే కార్పొరేటర్‌గా పనిచేస్తానని తెలిపారు. అలాగే, ప్రజల ఆశీస్సులతో కార్పొరేటర్‌గా గెలిచి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకోవడం తనకు




గర్వకారణమని పేర్కొన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో గచ్చిబౌలి డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశామని, రోడ్లు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం, విద్యుత్ సమస్యల నివారణ, పార్కుల అభివృద్ధి వంటి అనేక ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపామని వివరించారు. ఈ వేడుకలు డివిజన్ ప్రజల్లో ఆనందాన్ని నింపగా ఒక పండుగ వాతావరణంలో ముగిసాయి ఈ వేడుకలలో గచ్చిబౌలి డివిజన్ ప్రజాప్రతినిధులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు,అభిమానులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

## చైనా మాంజాతో ప్రాణాలకు ప్రమాదం..

## చైనా మంజా అమ్మితే కఠిన చర్యలు తప్పవు..

-వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి హెచ్చరిక

వీణవంక ప్రతినిధి, జనవరి 5 ( తెలంగాణ పత్రిక).




వీణవంక మండల పరిధిలో చైనా మంజా (నైలాన్ దారాలు) వినియోగం పూర్తిగా నిషేధమని వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి స్పష్టం చేశారు. పండగలసందర్భంగా గాలిపటాలు ఎగరేసే సమయంలో చైనా మంజా వాడటం వల్ల పక్షులు, పశువులు, ద్విచక్ర వాహనదారులు తీవ్రంగా గాయపడే ప్రమాదం ఉందని తెలిపారు. గతంలో చైనా మంజా కారణంగా ప్రాణనష్టం కూడా సంభవించిన ఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు.పండగల ఆనందం కోసం ఇతరుల కుటుంబాల్లో విషాదం నింపేలా ప్రవర్తించకూడదని ప్రజలకు సూచించారు. చైనా మంజా తయారీ, అమ్మకం, నిల్వ, వినియోగంలో పాల్గొంటే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కూడా ఈ విషయంలో జాగ్రత్తగా పర్యవేక్షించాలని సూచించారు.ప్రజలు సహజమైన పత్తి దారంతో తయారైన మంజాను మాత్రమే వినియోగించి, సురక్షితంగా పండగలను జరుపుకోవాలని ఎస్ఐ ఆవుల తిరుపతి కోరారు. పోలీస్ శాఖకు సహకరించి, ఏమైనా చైనా మంజా విక్రయాల సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

-గుండె పంగు రమేష్ చిరంజీవి యువత సూర్యాపేట జిల్లా అధ్యక్షులు



కోదాడ: జనవరి 06(తెలంగాణ పత్రిక)

కోదాడ పట్టణంలోని స్థానిక శ్రీకర హాస్పటల్ నందు చికిత్స పొందుతున్న నాగమ్మ అనే పేషెంట్ కు అత్యవసరంగా (ఓ) పాజిటివ్ రక్తం అవసరం గాక అదే గ్రూప్ కి చెందినటువంటి ఎస్.కె హుస్సేన్ ను సంప్రదించగా వెంటనే స్పందించి ఉచితంగా రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చిరంజీవి యువత సూర్యపేట జిల్లా అధ్యక్షులు గుండెపంగు రమేష్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రతి ఒక్కరూ స్వచ్ఛంద రక్తదానంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ, ఎస్ ఎఫ్2026 సైన్స్ ఫేర్ విజయవంతానికి జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య

సంగారెడ్డి, జనవరి 6(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

ఈనెల 19 నుండి 23 వరకు సంగారెడ్డి జిల్లాలో నిర్వహించనున్న సౌత్రన్ ఇండియా సైన్స్ ఫెయిర్2026 ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య అధికారులకు సూచించారు. మంగళవారం జూమ్ ద్వారా SISF2026 నిర్వహణపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశము కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ సైన్స్ ఫేర్ ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్షించి, ఆయా శాఖల అధికారులకు స్పష్టమైన విధులు, బాధ్యతలను అప్పగించారు. ఈ సైన్స్ ఫేర్ సంగారెడ్డి జిల్లా, ఆర్సి పురం మండలం, కొల్లూరులోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్‌లో జనవరి 19 నుండి 23, 2026 వరకు జరగనున్నట్లు తెలిపారు. ఇది దక్షిణ భారతదేశంలోని ఆరు రాష్ట్రాల విద్యార్థులు పాల్గొనే ప్రతిష్ఠాత్మక సైన్స్ ఫేర్ కావడంతో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. సైన్స్ ఫేర్ నిర్వహణలో భాగంగా అదనపు కలెక్టర్ (రాదీ) మొత్తం కార్యక్రమ సమన్వయ బాధ్యతలు నిర్వహించనుండగా, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ లా అండ్ ఆర్డర్ పరిరక్షణకు చర్యలు చేపట్టనున్నారు. డీఎంహెచ్ఓ వైద్య, ఆరోగ్య సదుపాయాలు, అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, డీఈఓ సైన్స్ ఫెయిర్ కు సంబంధించిన సంబంధిత అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని సూచించారు. డీటీఓ బడ్జెట్ అంశాలను , జిల్లా రవాణా అధికారి విద్యార్థులు, అతిథుల రాకపోకలకు రవాణా సౌకర్యానికి ఏర్పాట్లు చేయాలని, డీపీఆర్ఓ మీడియాతో సమన్వయం చేసుకోవాలని, జిల్లా ఫైర్ ఆఫీసర్ అగ్నిమాపక భద్రత చర్యలకు తగిన చర్యలు తీసుకోవాలని, నీటి సరఫరా, పారిశుధ్య ఏర్పాట్లను GHMC (తెల్లాపూర్ డివిజన్), TGSPDCL నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, వేదిక, కుర్చీలు తదితర మౌలిక వసతులుR&B శాఖ



ఏర్పాటు చేయాలని చెప్పారు. టీ-షర్టు, క్యాప్స్, నోట్‌బుక్స్ వంటి సామగ్రి GMDIC అందించడానికి చర్యలు తీసుకోవాలని ఎన్.సి.సి. కమాండింగ్ ఆఫీసర్ చీజజ విద్యార్థుల సమన్వయాన్ని నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఆయా శాఖల అధికారులు తమకు అప్పగించిన విధులను గడువులోగా పూర్తి చేసి, సైన్స్ ఫేర్‌ను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ పాండు,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాడు షెడ్డుకే పరిమితం.. నేడు ప్రజా సేవలో పునరంకితం!







-ఏటూరునాగారం గ్రామ పంచాయతీలో మార్పు మొదలైంది!
-గత రెండేళ్లుగా మూలనపడి, తుప్పు పడుతున్న పంచాయతీ ట్రాక్టర్లకు మోక్షం. సర్పంచ్ కాకుల మర్రి శ్రీలత.

ఏటూరునాగారం, ఐటిడిఎ (ములుగు) జనవరి 6 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయంతో గ్రామ పారిశుధ్య వ్యవస్థలో కొత్త ఊపిరి పోయబడబోతోంది. గత రెండు సంవత్సరాలుగా గ్రామపంచాయతీలో నిధులు లేక రిపేర్ల వల్ల ట్రాక్టర్లు ఆగిపోవడంతో గ్రామంలో చెత్త సేకరణ భారంగా మారింది. ప్రజల ఇబ్బందులను గమనించిన సర్పంచ్ గారు, “గ్రామ శుభ్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు“ అని తెగేసి చెప్పిన సర్పంచ్ కాకులమర్రి శ్రీలత - లక్ష్మణ్ బాబు.

## తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం

-యువత రక్త దానానికి ముందుకు రావాలి
-సీనియర్ సివిల్ జడ్జ్,జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి

కామారెడ్డి ,జనవరి 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

స్వామి వివేకానంద జయంతిసందర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్), ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ల సంయుక్త ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన పోస్టర్లను సీనియర్ సివిల్ జడ్జ్ జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి ఆవిష్కరించడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి గారు మాట్లాడుతూ యువత రక్త దానానికి ముందుకు రావాలని తల సేమియా వ్యాధితో బాధపడే చిన్నారులకు 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని దానికోసం నిర్వహిస్తున్న ఈ శిబిరానికి ఎక్కువ సంఖ్యలో రక్తదాతలు రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని అన్నారు. ఇప్పటికీ రక్తదానం పట్ల అపోహలు ఉన్నాయని రక్త దానం చేసే వారికి ఎన్నో వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని వివిధ సర్వేలు తెలియజేశాయని ఈ విషయాన్ని అవగాహన చేసుకుని రక్తదానానికి ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ వంచ చంద్రసేన్ రెడ్డి,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్



డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,జూనియర్ అసిస్టెంట్ సమీవుల్లా ఖాన్ లు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన మండల విద్యాధికారి గంగారాం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 6

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి సంటి గంగారాం పిఆర్ టియు టిఎస్ 2026 సంవత్సరపు క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మర్గల రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పెండింగ్ లోఉన్న డిఎ లను చెల్లించాలని, నవంబర్,2024 లో సర్వే చేసిన ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్లకు రెమ్యూనరేషన్ ను చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నాల బాల్ రెడ్డి, పంతులవారి శంకర్ మరియు గెజిటెడ్ హెడ్ మాస్టర్ మనోహర్ రెడ్డి, రామ్ రెడ్డి, అనందరావు, లక్ష్మణాచారి, పర్శరాములు, రాజు,శంకర్ బాబు, సాయికుమార్, చరణ్, కుమార్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించాలి

- భైంసా అడిషనల్ ఎస్పీ

ముధోల్:05జనవరి(తెలంగాణ పత్రిక)



పెండింగ్ లో ఉన్న కేసులను త్వరత గతిన పరిష్కరించాలని భైంసా అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా అన్నారు.నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ పోలీస్ స్టేషన్ ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీంతో పోలిస్ స్టేషన్ లో గల రికార్డు లను పరిశీలించి,పలు వివరాలను సిఐ మల్లేష్, ఎస్ఐ బిట్ల పెర్సిస్ లను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నేరస్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. రాత్రుల్లో ముమ్మరంగా గస్తిని నిర్వహించాలని అన్నారు.

## “పోడు రైతుల సదస్సును విజయవంతం చేయాలి!



సదాశివనగర్, జనవరి6(తెలంగాణ పత్రిక):

గాంధారి మండలంలో గురువారం జరిగే పోడు భూముల సమస్యల కొరకు జరిగే సదస్సును విజయవంతం చేయాలనీ కామారెడ్డి జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు సురేందర్ రాథోడ్ అన్నారు.మంగళవారం రాష్ట్ర ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఉపాధ్యక్షుడు మోహన్ నాయక్ తో కలసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధారి మండల కేంద్రంలో మారుతి కళ్యాణ వేదికలో నిర్వహించే కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కమిషనర్ కోదండ రెడ్డి,ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాములు నాయక్,ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ముఖ్య అతిథిగా హాజరు కావడం జరుగుతుందని అన్నారు.కావున జిల్లాలోని అన్ని మండలాల బంజారా నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా డివిజన్ అధ్యక్షులు శ్రవణ్ నాయక్,జిల్లా యూత్ అధ్యక్షులు శంకర్ నాయక్,మండల అధ్యక్షులు శంకర్ నాయక్,మోతిరం నాయక్,రాములు నాయక్,దేవునాయక్,రాంచందర్ నాయక్,మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్,నరేందర్,ఆయా మండలాల బంజారా నాయకులు పాల్గొన్నారు.

## కన్న తండ్రిని కడతేర్చిన కొడుకు

పాపన్నపేట, ప్రతినిధి జనవరి 06:(తెలంగాణ పత్రిక)



తండ్రిని ఓ కొడుకు హత్య చేసిన సంఘటన మండల పరిధిలోని సీతానగర్ గ్రామంలో చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...గ్రామానికి చెందిన లంగాడి లక్ష్మయ్య(48) వ్యవసాయంతో పాటు ఓ లైన్ మెన్ వద్ద విద్యుత్ పనుల కోసం ప్రైవేటు సహాయకుడిగా పని చేస్తున్నాడు. ఇతనికి భార్య శేఖమ్మతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు.పెద్ద కొడుకు శ్రీకాంత్ వివాహానికి, వ్యవసాయానికి కొంత అప్పులు అయ్యాయి.పెద్ద కొడుకు శ్రీకాంత్ కు, లక్ష్మయ్యకు తరచూ డబ్బుల కోసం గొడవ జరిగేది.డబ్బులు ఇవ్వకపోతే చంపుతా అంటూ తరచూ శ్రీకాంత్ తండ్రిని బెదిరించేవాడు.సోమవారం రాత్రి లక్ష్మయ్య ఇంటికి రాగానే శ్రీకాంత్ మళ్లీ డబ్బులు అడగడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది.శ్రీకాంత్ ఆవేశంలో ముందుగా సుత్తేతో తండ్రిపై దాడి చేయగా తల్లి శేఖమ్మ అతని వద్ద నుంచి సుత్తిని లాక్కోవడంతో శ్రీకాంత్ మళ్లీ అక్కడే ఉన్న కర్రతో లక్ష్మయ్య తలపై దాడి చేయడంతో తీవ్ర గాయమైంది.వెంటనే కుటుంబీకులు మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు.తన భర్త మృతికి కారణమైన కొడుకు శ్రీకాంత్ పై చర్యలు తీసుకోవాలని లక్ష్మయ్య భార్య శేఖమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత

-మెదక్ రూరల్ సీఐ జార్జ్

పాపన్నపేట, ప్రతినిధి జనవరి06:(తెలంగాణ పత్రిక):



హెల్మెట్ వాహనదారులకు ప్రాణ రక్ష అని మెదక్ రూరల్ సీఐ జార్జ్ అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తో కలిసి నార్సింగి చౌరస్తా వద్ద వాహనదారులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈసందర్భంగా సీఐ జార్జ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలకు రక్షణ కవచంలా ఉంటుందని అందువల్ల ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ తోపాటు సీటు బెల్టు ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతివేగం,మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటుబెల్టు ఉపయోగించకపోవడంవల్ల జరుగుతున్నాయన్నారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని ప్రతి వాహనదారుడు ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చునని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు రాంగ్ రూట్లో నడపకూడదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, పోలీసు సిబ్బంది, వాహన చోదకులు, ఆటో డ్రైవర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## కార్యకర్తను పరామర్శించిన రెడ్డబోయిన గోపి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 6



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు దత్త్రాద్రి గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అశ్విని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న అతనిని వారి కుటుంబ సభ్యులను మంగళవారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి పరామర్శించారు వారితోపాటు జగదాంబ తండాలోని పుల్యా నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు నేడు వారి స్వగృహానికి వెళ్లి వారితో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడె రమేశ్ జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి ముస్తఫానగర్ గ్రామ సర్పంచ్ బండ సుకన్య దేవయ్య మండల ప్రధాన కార్యదర్శి లు మల్లేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్ మండల నాయకులు డాక్టర్ సత్యనారాయణ రవీందర్ మురళి గౌడ్ దేవేందర్ యాదవ్ భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చూపిస్తాం

-కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ మేకల స్వామి

తెలంగాణ పత్రిక కల్వకుర్తి నియోజకవర్గం



తెలంగాణ రాష్ట్రంలో రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి మేకల స్వామి అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారులకు వచ్చిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు ఆరు గ్యారెంటీలు కొన్ని అమలు చేసినట్టు తెలిపారు. ముఖ్యంగా నిరుపేద కుటుంబాలకు, రైతులకు, మహిళలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారికి ఇందిరమ్మ ఇళు ,,200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతులకు రుణ మాఫీ ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం లోని కల్వకుర్తి ఆమనగల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, మున్సిపాలిటీ ఎన్నికల్లోనూ ఇదే పట్టును కొనసాగించే అవకాశం ఉందని, ముఖ్యంగా నగరాల అభివృద్ధికి, అదేవిధంగా సహా ప్రాంతీయ అభివృద్ధికి ప్రాధాన్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మునిసిపల్ ఎన్నికలను కూడా అంతే ప్రాధాన్యంగా తీసుకునే అవకాశం ఉందని, ఇక బిజెపి పార్టీ కల్వకుర్తి ఒక సీటు మాత్రమే గతంలో గెలవడంతో ఈసారి ఒక్క సీటు కూడా రాదని అన్నారు. ఈసారి కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ కల్వకుర్తి మున్సిపాలిటిలో ఘనవిజయం సాధించబోతుందని ధీమా వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పాఠశాల లను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఈఓ




-సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం నడిగూడెం మండలం. జనవరి: 06 (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రం లోని కెజీవిబి పాఠశాల, జిల్లా పరిషత్ హై స్కూల్ తో పాటు మండలం లోని బృందవన పురం, గోపాలపురం గ్రామం లోని ప్రాథమిక పాఠశాల లను జిల్లా విద్యాధికారి అశోక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థుల కు నాణ్యమైన విద్యా, భోజనం అందించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థుల కు ప్రత్యేక క్లాస్ లు నిర్వహించాలన్నారు. పాఠశాల లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. అంతకు ముందు కేజీబీవీ పాఠశాలలో హాస్టల్ గదులను పరిశీలించారు. బృందావనపురంలోని భవిత సెంటర్ ను సందర్శించారు. అనంతరం మండల విద్యావనాల కేంద్రాన్ని సందర్శించి మండలంలోని పాఠశాల లకు రిపోర్ట్స్ పంపి సకాలంలో సమాచారాన్ని జిల్లా కేంద్రానికి చేరవేయాలని సూచించారు. ఆయన వెంట మండల విద్యాధికారి ఉపేందర్ రావు, సిఆర్పిలు రామారావు, గోవర్ధన్, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ నాగరాజు, కంప్యూటర్ ఆపరేటర్ రాజశేఖర్ రెడ్డి, మెసెంజర్ అంజన్ లు ఉన్నారు.

# క్రీడాకారులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

-ముధోల్ ప్రారంభమైన అండర్-23 క్రికెట్ పోటీలు

-మాజీ ఎమ్మెల్యే యెండేల లక్ష్మీనారాయణ

ముధోల్ 05జనవరి (తెలంగాణ పత్రిక)





క్రీడాకారులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని నిజామాబాద్ జిల్లా మాజీ ఎమ్మెల్యే యెండేల లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో తెలం గాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జోనల్ అండర్ 23 క్రీడా పోటీలను స్థానిక ఉన్నత పాఠశాల మైదానంలో క్రికెట్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... యువకులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. క్రీడాలు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. ఈ అండర్ 23 లో ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లయితే మంచి క్రీడాకారులుగా పేరుపొంది మంచి స్థాయికి ఎదుగుతారన్నారు. దీంతో మొదటి మ్యాచ్ అదిలాబాద్ , మంచిర్యాల టీంలు పోటీపడ్డాయి. ఈకార్యక్రమంలో ముధోల్ ఎస్ఐ బిట్ల పెర్సిస్, స్థానిక సర్పంచ్ షబానా ఎజాజోద్దిన్,తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ నిజామాబాద్,నిర్మల్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ ,బాజీరావు,క్రికెటర్ నయీముద్దీన్, కార్యదర్శి తుమ్మేల్ల దత్తు , బిజెపి మండల అధ్యక్షులు కోరిపోతన్న, ఉపసర్పంచ్ లావణ్య సాయినాథ్,మాజీ ఎంపీటీసీ మగ్దుమ్ , టిసిఏ అభయ్ పటేల్ , ముధోల్ నియోజకవర్గం మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు రోల్ల రమేశ్ , నాయకులు మదన్ మోరే , సాయి, ధర్మపురి శ్రీనివాస్ , జిందంవార్ వెంకటేష్ , ఇమ్రాన్ ఖాన్, తదితరులు, పాల్గొన్నారు

## పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

-స్టేషన్ హౌస్ ఆఫీసర్స్, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్,స్టేషన్ రైటర్స్,కంప్యూటర్ ఆపరేటర్స్ తో ఏర్పాటు చేసిన సమావేశంలో

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 6





జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న ఎస్ హెచ్ ఓ లు,కోర్టు డ్యూటీ ఆఫీసర్లు,రైటర్లు,టెక్ టీం ఆపరేటర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ పాత కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.కే ఽసుల పురోగతిని ఎప్పటికప్పుడు తమ అధికారులకు తెలియజేస్తూ ఉండాలని సూచించారు. ఏవైనా సందేహాలు తలెత్తితే డీసిఆర్బీ అధికారులకు తెలియజేసి వాటిని నివృత్తి చేసుకోవాలని తెలిపారు. కేసు నమోదయినప్పటి నుండి పరిష్కారం అయ్యే వరకు ప్రతీ విషయాన్ని ఆన్లైన్లో పొందుపరిచాలని టెక్ టీం ఆపరేటర్లకు సూచించారు. ఆన్లైన్లో పొందుపరిచే క్రమంలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఐటీ సెల్ సహకారం తీసుకోవాలని అన్నారు. 5ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కేసులకు సంభందించిన ఫైళ్ళను క్రమపద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు. నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చడంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, ఇల్లందు ఇన్స్పెక్టర్ సురేష్, 3టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్, ఫింగర్ ప్రింట్స్ సీఐ అశోక్, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలోని లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో బొమ్మల కొలువు





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 6

కొత్తగూడెం ఏరియాలోని లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో తేదీ. మంగళవారం న బొమ్మల కొలువు కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగూడెం ఏరియా సేవ లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు జి మధురవాణి షాలేం రాజు అధ్యక్షతలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్. మాలతి సూర్యనారాయణ కే. విజయ వెంకటేశ్వర్లు ఎం. పద్మ తిరుమల రావు విచ్చేసారు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి బొమ్మల కొలువు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ ప్రకృతిని ప్రతిభింబించేలా పల్లెటూరు, గోకులం, బృందావనం దశావతారాలు మొదలగు అంశాలు సింగరేణిలో అన్ని మతాలవారు హిందూ, ముస్లిం, క్రిస్టియన్లు సామరస్యంతో అన్నదమ్ములలా కలిసి మెలసి ఒకే కుటుంబం ఒకే లక్ష్యం, భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని తెలిపేందుకు ప్రతి ఏటా ఈ బొమ్మల కొలువు కార్యక్రమం నిర్వహించుకుంటారన మన ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఈ కార్యక్రమంలో వివిధ రకాల ప్రతిమలను ఏర్పాటు చేయడం జరిగిందని మరి ముఖ్యంగా దశవతారాలకు సంబంధించిన విగ్రహాలతో పాటు వాటికి సంబంధించిన నృత్యం అందర్నీ ఆకట్టుకున్నాయి, ఇతర ఆకారం ప్రతిమలను ఈ బొమ్మలకొలువులో చూస్తున్నందుకు చాలా సంతోషకరంగా ఉందని తెలియజేసారు. ప్రత్యేకముగా దశావతారాలకు సంబందించిన విగ్రహలు వాటికి సంబంధించిన నృత్యాలు అందరినీ ఆకర్షించినది. ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగా ఏర్పాటు చేసిన కొత్తగూడెం ఏరియా సేవా & లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు జి. మధురవాణి షాలేం రాజ వారి క్లబ్ టీం ఎంతో అద్భుతంగా అందంగా బొమ్మలకొలువును తీర్చిదిద్దారని ప్రసంశించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వారికి జ్ఞాపికలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్. మాలతి సూర్యనారాయణ కే. విజయ వెంకటేశ్వర్లు ఎం. పద్మ తిరుమల రావు తో పాటు కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలేం రాజు, సత్తుపల్లి సేవా అధ్యక్షురాలు సిహెచ్. లక్ష్మి శ్రీనివాస్, మణుగూరు సేవా అధ్యక్షురాలు డి. సుమతి రామచందర్, ఇల్లందు సేవా అధ్యక్షురాలు ఈ. రమ కృష్ణయ్య, కొత్తగూడెం ఏరియా ఎస్ఓటు జిఎం జి.వి.కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ, ఎజిఎం (ఫైనాన్స్) బీభత్స, ఎజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు ఇతర విభాగాధిపతులు, అధికారులు, కొత్తగూడెం లేడీస్ క్లబ్ సెక్రెటరీ సునీత మురళీ, కొత్తగూడెం లేడీస్ క్లబ్ సభ్యులు కార్పొరేట్, ఇల్లందు మణుగూరు లేడీస్ క్లబ్ సభ్యులు సేవా సెక్రెటరీలు హాజరైనారు.

## సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్,జనవరి 6(తెలంగాణ పత్రిక)





నగరంలో గాని గ్రామాలలో గాని అంతర్గత రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పనులు చేపట్టడం జరుగుతుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పలు సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా తయారై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు మరియు స్థానిక నాయకుల కోరిక మేరకు వాటన్నిటిని గుర్తించి డ్రైనేజీలతో పాటు సిసి రోడ్ల నిర్మాణానికి సుడా నిధులు మంజూరు చేసి పనులు వేగవంతం చేయడం జరుగుతుందన్నారు. ఆరేపల్లిలోని సరస్వతినగర్ డివిజన్ నెంబర్ వన్ లో 30 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి అదే డివిజన్ లో మరో లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కోతిరాంపూర్ డివిజన్ నెంబర్ 40లో గణేష్ నగర్ లింకు రోడ్డు నిర్మాణానికి 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో స్థానిక నాయకులు చెర్ల పద్మ,ఎట్టెపు వేణు,బత్తిని చంద్రయ్య,బేతి సుధాకర్ రెడ్డి,గౌరయ్యగౌడ్,సత్తినేని శ్రీకాంత్, బత్తిని శ్రీకాంత్,హనుమండ్ల వెంకట్ రెడ్డి,విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# నోడల్ అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య




సంగారెడ్డి, జనవరి 6(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

రానున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి బాధ్యతతో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నియమించబడిన నోడల్ అధికారులతో ఎన్నికల నిర్వహణ సిద్ధతపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,సంబంధిత నోడల్ అధికారులు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లతో ముందుగానే సిద్ధంగా ఉండాలని, తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా అలసత్వానికి తావివ్వకూడదని హెచ్చరించారు. నోడల్ అధికారులు మరోసారి తమకు కేటాయించిన బాధ్యతలను పునఃసమీక్షించుకుని, ఎన్నికల నియమ నిబంధనలను క్షుణ్ణంగా చదివి అవగాహన పెంచుకోవాలని, చిన్న తప్పిదం కూడా జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని, శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత తహసిల్దార్లు పాల్గొన్నారు.

# సర్వేలో గెలిచే గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ పార్టీ టికెట్

## రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి




సూర్యాపేట జనవరి 6(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

ఈరోజు సూర్యాపేట జై గార్డెన్ లో ఏర్పాటు చేసినటువంటి పార్టీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొని సూర్యాపేటలోని 48 వార్డులలో కాంగ్రెస్ గెలుపు గుర్రాలకు మాత్రమే టికెట్ వస్తుందని రాష్ట్ర పార్టీ హై కమాండ్ నుంచి సర్వేలు జరుగుతున్నాయని సర్వేలో అత్యధికంగా గెలుపు అవకాశాలున్నటువంటి వారికి మాత్రమే అవకాశం ఇస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అంటే కాంగ్రెస్ లో ఉన్న ప్రతి కార్యకర్తలని ఎవరు జాగీరు కాదని టికెట్లు మేమే ఇస్తాం అన్న వాళ్ళ మాటలు నమ్మవద్దని పార్టీ టికెట్లు అమ్ము కోవటానికి సిద్ధంగా ఉంటారని, అటువంటివారు మాటలు నమ్మి మోసపోకండి కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికి పార్టీ గుర్తిస్తుందని తెలిపారు. సూర్యాపేటలో కొందరు స్వార్థం వల్ల మాత్రమే పార్టీ ఓడిపోతుందని , పార్టీ ఇక్కడ చాలా బలంగా ఉందని తెలిపారు. సూర్యాపేటలో అభివృద్ధి చేసుకునే ఘనత రేపు రాబోవు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని తెలిపారు. సూర్యాపేట మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ అభ్యర్థి ఉంటారని చెప్పారు. స్థానిక ఎన్నికలలో సర్పంచ్ ఎన్నికలలో సైతం అత్యధిక స్థానాలు గెలుచుకోవడం జరిగిందని గుర్తు చేశారు. పార్టీలో సీనియర్లను కలుపుకొని పోతూ పార్టీ కోసం పనిచేసే వారికి గుర్తింపుని ఇవ్వాలని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందుతున్నాయని ప్రభుత్వం చేపట్టిన పథకాలతో ప్రజలకు దగ్గరయ్యామని సన్న బియ్యం, ఉచిత కరెంట్, మహిళలకుఉచిత బస్, ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రుణమాఫీ ఇలా ఎన్నో పథకాలను ప్రజలకు చేరవేస్తూ పార్టీ పటిష్టంగా ఉందని ఇంకా వచ్చే రెండు సార్లు ప్రభుత్వాలు కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర పిసిసి సెక్రెటరీ అనుమలపురి రవిబాబు, రాష్ట్ర ఓబిసి ఉపఅధ్యక్షులు తండు శ్రీనివాస్ యాదవ్, పెద్దిరెడ్డి రాజా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, సంతోషి ,నేరెళ్ల మధు ,వల్దాస్ దేవేందర్ ,షఫీ ఉల్లా, ఎడ్ల గంగ భవాని ,వీరమల్లు ,ఊర గాయత్రి బెంజరపు రమేష్ గౌడ్ ,బంటు చొక్కయ్య ,బైరబోయిన శీను, కరుణాకర్, తండు శ్రీను, సూరయ్య మొదలగు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# తెలంగాణలో జర్నలిస్టుల జోలికి వస్తే ఊరుకోం-సుందర్ కల్లూరి

-సంఘాలు కాదు జర్నలిస్టుల సంక్షేమమే మాకు ముఖ్యం.

- జర్నలిస్టులను వేరు చేసి చూడడం తగదు.

-చిన్న పత్రికలకు, డిజిటల్ మీడియాకు అక్రిడేషన్ ఇవ్వాలి.

- జీవో 252 ని పునఃసమీక్షించాలి.

హైదరాబాద్, జనవరి 06,(తెలంగాణ పత్రిక)

తెలంగాణలోని ప్రతీ జర్నలిస్ట్ కి న్యాయం జరగాలని రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులు, చిన్న పత్రికలు, డిజిటల్ మీడియా అంటూ వేరు చేయడం తగదని, జీవో 252 ని పునఃసమీక్షించాలని, అర్హులైన ప్రతీ జర్నలిస్ట్ కి అక్రిడేషన్ కార్డు ఇవ్వాలని, ప్రభుత్వం నుండి రావాల్సిన సంక్షేమ పథకాలన్నీ జర్నలిస్టులకు అందాలని తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు సుందర్ కల్లూరి డిమాండ్ చేసారు. తెలంగాణ వ్యాప్తంగా విధి నిర్వహణలో ఉన్నటువంటి జర్నలిస్ట్ ల జోలికి వస్తే మాత్రం ఎంతటి వారైనా సరే ఉపేక్షించే ప్రసక్తే లేదంటూ హెచ్చరించారు. మీకు జరిగిన ఇబ్బంది మా దృష్టికి తీసుకొస్తే, తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం మీ దగ్గరికి వచ్చి మీకు కొండంత అండగా ఉంటుందని జర్నలిస్టులందరికీ భరోసా ఇచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు ఆనం చిన్ని వెంకటేశ్వర్ రావు అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో ఉపాధ్యక్షుడు సుందర్ కల్లూరి, తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కీర్తీ సంతోష్ రాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేణుగోపాల్, గ్రేటర్ హైదరాబాద్ నగర ప్రధాన కార్యదర్శి సాయి గౌడ్, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు..



# రోడ్డు భద్రతా పాటించాలి. జూనియర్ సివిల్ జడ్జ్ భవ్య.

కోదాడ: జనవరి06(తెలంగాణ పత్రిక)

కోదాడ పట్టణంలోని బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్లో జరిగిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జి భవ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలో చదువుపై దృష్టి పెట్టాలని ఇతర వాహనాలను చూడాలని ఆలోచన చేయవద్దని పొరపాటున డ్రైవింగ్ చేసి ప్రమాదానికి గురైతే కుటుంబానికి దూరమవుతారని ఉపాధ్యాయులు విద్యార్థులకు రోడ్ సేఫ్టీ పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ వార అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఉయ్యాల నరసయ్య పాఠశాల ప్రిన్సిపల్ బెజ్జంకి జగన్ మోహన్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ పిఎస్ఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం చట్టబద్ధమైన సబ్ ప్లాన్ అమలు చేయాలి

-తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్



తెలంగాణ పత్రిక సూర్యాపేట జనవరి 6

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే వెనుకబడిన తరగతుల (బీసీ) సమగ్ర అభివృద్ధి కోసం చట్టబద్ధమైన బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ వట్టె జానయ్య యాదవ్ తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కు కలెక్టర్ కార్యాలయంలో కలిసి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగావట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర జనాభాలో సగం పైగా ఉన్న వెనుకబడిన తరగతుల సామాజిక, ఆర్థిక స్థితిగతులు మెరుగుపడాలంటే వారికి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు చేయడంతో పాటు చట్టపరమైన రక్షణ కల్పించాల్సిన అవసరం అత్యంత కీలకమని తెలిపారు. బీసీ వర్గాలకు న్యాయం జరగాలంటే, ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలవ్వాలంటే బీసీ సబ్ ప్లాన్‌ను చట్టబద్ధంగా అమలు చేయడమే ఏకైక మార్గమని, ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీ బీసీ వర్గాల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తుందని, బీసీ సబ్ ప్లాన్ అమలు అయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్ అక్బర్, సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు కొన్నె మంజుల గౌడ్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు కవిత, ఉపాధ్యక్షురాలు కవిత, పెన్పహాడ్ మండల అధ్యక్షులు ఆవుల అంజయ్య, ఆత్మకూరు మండల అధ్యక్షులు బొల్లె సైదులు, కరుణాకర్, మహేష్, శివ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

-తాహసిల్దార్ మారుతి రెడ్డి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 6

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మంగళవారం రోజున ఉదయం ఏడు గంటలకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నారు. మండల కేంద్రంలోని లింగన్నపేట వాగు ప్రాంతంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను ఎమ్మార్వో మారుతి రెడ్డి ఆర్ఐ సత్యనారాయణ పట్టుకుని సీజ్ చేశారు తాసిల్దార్ మారుతి రెడ్డి మాట్లాడుతూ,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం అనుమతులు తీసుకుని పగటిపూట తరలించాల్సి ఉంది. కానీ ఇసుక అక్రమ రవాణా దారులు ఏకంగా రాత్రి వేళల్లో పొద్దున ఐదు గంటల నుంచే లింగన్నపేట వాగు కు చేరుకుని ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు వాస్తవానికి ఇందిరమ్మ ఇళ్లకు మాత్రమే కూపన్స్ పంపిణీ చేస్తున్నాము కానీ ఏ ఇతర పనులకు ఇసుక తరలించే పరిమిషన్ లేదు కానీ కొందరు వ్యక్తులు ఇందిరమ్మ ఇసుక పర్మిషన్ తో తీసుకువచ్చి అధిక ధరలకు అమ్ముతున్నారని సమాచారం కూడా ఉన్నది అటువంటి వారు ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తాహసిల్దార్ తెలిపారు.

# ఎన్నికలలో ఇచ్చిన హామీని నెరవేర్చిన కొండపాక సర్పంచ్ దాట్ల వీరస్వామి

వీణవంక ప్రతినిధి, జనవరి 5 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం కొండపాక గ్రామంలో గత ఐదు సంవత్సరాలుగా మానేరు నది నుంచి మంచినీటి సరఫరా నిలిచిపోయింది. ఇటీవల ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామ సర్పంచ్ దాట్ల వీరస్వామి పైపులైను మరమ్మతులు చేయించి తాగునీటి సరఫరా మంగళవారం గ్రామస్తుల సమక్షంలో ప్రారంభించారు. సర్పంచుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# కామారెడ్డిలో సిసి రోడ్లు అభివృద్ధి పనుల ప్రారంభించిన షబ్బీర్ అలీ



కామారెడ్డి, జనవరి 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 32వ వార్డులో నూతనంగా వేస్తున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ .ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గూడెం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజా గౌడ్, మాజీ కౌన్సిలర్లు అనూష ప్రసన్న కుమార్, గణేష్, శివ కృష్ణ మూర్తి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సజ్జపూర్ గ్రామంలో ఇల్లు కూల్చేసిన ఘటన లో బాధితులకు వెంటనే న్యాయం చేయాలి

-కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించాలి



తెలంగాణ పత్రిక కోహీర్ మండల ప్రతినిధి, జనవరి 06,

సజ్జపూర్ ఇల్లు కూల్చేసిన ఘటనలో బాధితులకు న్యాయం..ఎస్సీ, ఎస్టీలపై జరిగే దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య హెచ్చరించారు. మంగళవారం ఆయన కోహీర్ మండలం సజ్జాపూర్ గ్రామాన్ని సందర్శించి, ఇటీవల ఇంటి కూల్చివేతకు గురైన బాధితుడు బ్యాగరి రాములుకు రూ. 25,000 పరిహారం అందజేసి, నూతన ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని చోట్ల పోలీస్ శాఖ బాధితులకు కాకుండా నిందితులకు కొమ్ముకాస్తోందని విమర్శించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితుడికి పూర్తి న్యాయం జరిగే వరకు కమిషన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, ఆర్డీవో దేవుజా మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు చలి నుండి రక్షణగా 200 బ్లాంకెట్స్ అందజేత

-శ్రీ వెంకటేశ్వర కాయిర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సేవా దృక్పథం అభినందనీయం

-మేనేజింగ్ డైరెక్టర్ భరత్ కుమార్ మలానీ సేవలను కొనియాడిన కలెక్టర్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 06 జనవరి



పేద విద్యార్థుల సంక్షేమం కోసం చలి నుండి రక్షణగా విద్యార్థులకు ఉపయోగపడే బ్లాంకెట్స్ అందించి తోడ్పాటుఅందించిన చేగుంట మండలం, చిన్నశివనూర్ గ్రామం శ్రీ వెంకటేశ్వర కాయిర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వర్క్స్ ఫ్యాక్టరీదవారి సేవలు అభినందనీయమని కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో జిఎం ఇండస్ట్రీ జి ప్రకాష్ రావు ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర కాయిర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ భరత్ కుమార్ మలాని, 200 బ్లాంకెట్స్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద విద్యార్థుల సంక్షేమానికి వారికి ఉపయోగపడే చలి రక్షణగా బ్లాంకెట్స్ అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో మరికొంతమంది ముందుకు వచ్చి బ్లాంకెట్స్ అందించినట్లయితే వెంటనే పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రకాష్ రావు,వెంకటేశ్వర కాయిర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ జిఎం లక్ష్మీనారాయణ, మేనేజర్ జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పది గ్రామాల 'ప్రాణ' సంకటం.. కవ్వాల్ బాటలో కన్నీటి ప్రయాణం!

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ జనవరి 6:

మంచిర్యాల జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న మండలం.. కానీ అక్కడ రవాణా సౌకర్యాలు మాత్రం రాతియుగాన్ని తలపిస్తున్నాయి. ఒకవైపు డిజిటల్ ఇండియా, మరోవైపు అత్యాధునిక రవాణా వ్యవస్థ గురించి ప్రభుత్వం గొప్పలు చెబుతున్నా, మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కవ్వాల్ అటవీ ప్రాంత గ్రామాలకు మాత్రం ఆ ఫలాలు అందడం లేదు. పది గ్రామాలు, ఇరవై తండాలు.. దాదాపు 15 వేల జనాభా.. కానీ వీరందరికీ కనీసం ఒక్క ప్రభుత్వ బస్సు కూడా లేకపోవడం గమనార్హం.

**అరచేతిలో ప్రాణాలు.. ఆటోలే విధిరాత!**

జన్నారం మండలం నుండి కవ్వాల్ వరకు సాగే ప్రయాణం ఇప్పుడు ఒక సాహసయాత్రగా మారింది. జన్నారం, పోనకల్, కిష్టాపూర్, చర్లపల్లి, దేవునిగూడెం, కామన్ పల్లి, కవ్వాల్ వంటి గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రావాలంటే యుద్ధం చేయాల్సిందే.

**విద్యార్థుల వెతలు:**

ఉదయం 9 గంటలవుతుందంటే చాలు, పుస్తకాల సంచులతో విద్యార్థులు రోడ్లపై దీనంగా ఎదురుచూడాల్సి వస్తోంది. బస్సు లేకపోవడంతో ప్రైవేట్ ఆటోలను ఆశ్రయించక తప్పడం లేదు.

**భయంకరమైన ఓవర్ లోడింగ్:**

ఒక్కో ఆటోలో పరిమితికి మించి 15 మందిని ఎక్కించుకుంటున్నారు. ఆటో టాపుల పైన, వెనుక వేలాడుతూ విద్యార్థులు వెళ్తున్న దృశ్యాలు చూస్తుంటే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఒళ్లు గగుర్పొడుస్తోంది.

**రోడ్డు వచ్చింది.. రవాణా రాలేదు!**

"గతంలో రోడ్డు బాగోలేదని బస్సు వేయలేదు.. ఇప్పుడు అద్దంలాంటి రోడ్డు వేశారు, మరి ఇప్పుడెందుకు బస్సు వేయడం లేదు?" అని స్థానికులు అధికారులను నిలదీస్తున్నారు. దశాబ్దాల నిరీక్షణ తర్వాత నూతన రోడ్డు నిర్మాణం పూర్తయినా, ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆ రోడ్డుపై ప్రభుత్వ చక్రం తిరగడం లేదు.



**ఆర్థిక భారం.. సామాన్యుడికి శాపం**

కవ్వాల్ నుండి జన్నారం చేరుకోవడానికి ఆటో వారు ఒక్కో వ్యక్తికి రూ. 35 వసూలు చేస్తున్నారు. రోజువారీ కూలీలకు, పాఠశాల విద్యార్థులకు ఇది తలకు మించిన భారంగా మారింది. ఒక కుటుంబంలో ఇద్దరు పిల్లలు స్కూలుకు వెళ్లాలంటే నెలకు వేల రూపాయలు కేవలం ఆటోలకే వెచ్చించాల్సి వస్తోంది. మండల కార్యాలయానికి పని మీద వెళ్లాలన్నా, ఆస్పత్రికి వెళ్లాలన్నా, మార్కెట్ కు వెళ్లాలన్నా వేల రూపాయల ఆదాయం ఆటోల పాలవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల మౌనం.. ఇంకెన్నాళ్లు?**

ఈ ప్రాంత ప్రజలు, విద్యార్థి సంఘాలు మరియు స్థానిక నాయకులు అనేకసార్లు మొరపెట్టుకున్నా టీజీఎస్ఆర్టీసీ అధికారులు కదలడం లేదు. "మా పిల్లలు ఆటోల్లో వేలాడుతూ వెళ్తుంటే గుండెలు చెరువవుతున్నాయి. ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది? ప్రభుత్వం వెంటనే స్పందించి జన్నారం - కవ్వాల్ మార్గంలో ఉదయం, సాయంత్రం వేళల్లో కనీసం రెండు సర్వీసులనైనా నడపాలి."

**గ్రామస్థుల డిమాండ్.**

ఓట్ల కోసం వచ్చే నాయకులు, విధుల్లో ఉండే అధికారులు ఈ గ్రామాల వైపు కన్నెత్తి చూడాల్సిన అవసరం ఉంది. 15 వేల మంది ప్రజల ప్రాణాలతో, విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ సమస్యను పరిష్కరించి, వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని ' మండల గ్రామ ప్రజలు' డిమాండ్ చేస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికలో బిజెపి పార్టీ సత్తా చాటాలి

తెలంగాణ దినపత్రిక: జనవరి 6.బోధన్ మండలం:

బోధన్ పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్వహించే స్థానిక మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా మంగళవారం రోజున జిల్లా బిజెపి అధ్యక్షులు దినేష్ కులాచారి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎం పి ఆర్, కార్యాల యంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో ముఖ్య సమీక్ష సమావేశం ఏర్పాటు జరిగింది. ఈ సందర్భంగా దినేష్ కులాచారి మాట్లాడుతూ ఇటీవలే పంచాయతీ ఎన్నికలో పార్టీ సాధించిన విజయంతో ఉత్సవంగా ఉండి రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలో వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసే బిజెపి నాయకులు కార్యకర్తలు దృఢ సంకల్పంతో కలిగి ఉండి బోధన్ మున్సిపాలిటీ కైవసం చేసుకోవాలని తెలియజేశారు. స్థానిక ప్రజలు కమలం పువ్వు వైపు మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ఎన్నికల దృష్ట్యా పై పట్టణ పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయం చేసుకొని మున్సిపల్ ఏన్నికలో విజయం సాధించుటకు సమిష్టి కృషి చేయాలని అన్నారు.




జిల్లాలోని మూడు మున్సిపాలిటీలు మేయర్ పదవిని కూడా బిజెపి కైవసం చేసుకుంటుందని పార్టీ అధ్యక్షులు దినేష్ కులాచారి ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశం అనంతరం బిజెపి పట్టణ శాఖ నాయకులకు దినేష్ కులాచారికి. శాలువ పుష్పగుచ్చం తో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కందగట్ల రామచందర్, ఐటీ సెల్ జిల్లా కన్వీనర్ పిల్లి శ్రీకాంత్,బోధన్ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపి కిషన్, మాజీ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు,




మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్, పట్టణ ప్రధాన కార్యదర్శి మీర్జాపురం అరవింద్, సీనియర్ నాయకులు సింది విజయ్, హన్మండ్లు చారి,గుంత గంగాధర్, పట్టణ ఉపాధ్యక్షులు గాదె సందీప్, రవీందర్ , పట్టణ కార్యదర్శి గంగుల శ్రీకాంత్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ఏనుగంటి గౌతం గౌడ్, దళిత మోర్చ అధ్యక్షుడు కృష్ణ, కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఏశాల సూరి, బీజేవైఎం నాయకులు ధ్యాకం శ్రీకాంత్ , ఫణి పార్టీ కార్యకర్తలు తలుదితరులు పాల్గొన్నారు,

# మహిళా లు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

-కామారెడ్డిజిల్లా కలెక్టర్

కామారెడ్డి, జనవరి 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారిత కేంద్రం బేటి బచావో బేటి పడావో ప్రోగ్రాం లో భాగంగా కామారెడ్డి జిల్లా స్థాయి అధికారులకు , సిబ్బందికి పని ప్రదేశాలలో మహిళల పై లైంగిక వేధింపుల చట్టం పైన అవగాహన కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మహిళల రక్షణ నివారణ పరిష్కారము గురించి ఈ చట్టం పనిచేస్తుందని చట్టంలో ఇంటర్నల్ కమిటీ లోకల్ కమిటీలు ఫామ్ చేయాల్సిన బాధ్యత ప్రతి జిల్లా అధికారులకు ఉందని మహిళల లైంగిక సమస్యల కు గురైనప్పుడు ఆన్లైన్ షీ బాక్స్ పోర్టల్ లో పిటిషన్ దాఖలు చేసుకునేలా షీ బాక్స్ పనిచేస్తుందని కమిటీ మెంబర్స్ వివరాలు అందరికీ కనబడేలా ప్రతి జిల్లా



అధికారులు ప్రదర్శించాలనీ మాట్లాడడం జరిగింది మరియు కలెక్టర్ చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఎల్ ఎస్ ఏ సెక్రటరీ టి నాగరాణి అడిషనల్ కలెక్టర్ మధుమోహన్ డి డబ్ల్యూ ఓ ప్రమీల డిఆర్డిఏ పిడి డిఎంహెచ్ఓ డాక్టర్ విద్య ఎక్సైజ్ హనుమంతు ఎల్ సి మెంబర్స్ స్వర్ణలత షబానా గారు ఈ పురుషులు సమానంగా పనిచేస్తున్నారని పని ప్రదేశాలలో మహిళలు ఇలాంటి హింసకు గురికాకుండా



గౌరవంగా ఉండేలా అధికారులు చూసుకోవాలని మహిళలు ఆత్మవిశ్వాసంతో కుండి తనది తాను రక్షించుకోవాలని మహిళల సమస్యల కు గురైనప్పుడు ప్రతి మహిళ ధైర్యంగా షీ బాక్స్ వినియోగించుకోవాలని ఈ పోర్టల్ గోప్యంగా పనిచేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయన అది చెప్తాడు అన్ని ప్రభుత్వ ఉద్యోగుల అధికారులు సిబ్బంది సిడిపివో సూపర్వైజర్స్ స్ సఖి సిబ్బంది ఐ సి పి ఎస్ సిహెచ్ఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వెబినార్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 6

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలోనీ ప్రభుత్వ డిగ్రీ ప్రథమ ద్వితీయ తృతీయ విద్యార్థులకు గణిత శాస్త్రంలో ఆ విభాగాధిపతి డాక్టర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి అధ్యక్షతన వేబినార్ ను నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత ఉద్యోగాలు పొందడానికి కృషి చేయాలని కోరారు. కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కు హాజరయ్యే విద్యార్థులకు ఈ యొక్క టాపిక్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు వేబినార్ కు రిసోర్స్ పర్సన్స్ గా జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల మ్యాథమెటిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రవీణ్ కుమార్ హాజరై విద్యార్థులకు గణిత శాస్త్రం లోవిద్యార్థులకు నాన్ మాథమాటిక్స్ విద్యార్థులకు ప్రాథమిక సంఖ్య సిద్ధాంతం గురించి కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లో గణిత శాస్త్రం యొక్క ప్రాధాన్యతను వివరించారు. వీటికి సంబందించిన పవర్పాయింట్ ప్రజెంటేషన్ లను విద్యార్థులకు అందించారు అనంతరం రిసోర్స్ పర్సన్ ఎల్ ప్రవీణ్ కుమార్ విద్యార్థుల నుండి క్వశ్చన్స్ తీసుకొని వాటికి సంబంధించిన ఆన్సర్స్ ను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ వై




ఆంజనేయులు,డాక్టర్ ఆది విష్ణు, వాణి, డాక్టర్ కే వి బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్,కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# బాలికలు అన్ని రంగాలలో ముందుండాలి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 06, తెలంగాణ పత్రిక

బాల వివాహ ముక్త్ భారత్ లో భాగంగా సిరిసిల్ల పట్టణంలోని చంద్రంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సాధికారికత కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఈ లక్ష్మీరాజం హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా బాలికల విద్యకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పలు కార్యక్రమాలను వివరించారు. బాలికల రక్షణ కోసం షీ టీంలు యంగ్ ఇండియా స్కూల్స్ గృహజ్యోతి ఉచిత విద్యుత్తు ఉచిత సిలిండర్ ఉచిత



బస్సు రవాణా సౌకర్యం ఇందిరమ్మ ఇల్లు లాంటి అనేక పథకాలను మహిళల పేర్లమీద ఇస్తున్నారని వివరించారు. అలాగే బాలికలు చదువుకుని ఈ సమయంలో ఉన్నత లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా బాలికలకు పలు రకాలైన చట్టాలు మహిళల కోసం ప్రత్యేకించబడిన చట్టాలు వాటి అమలు గురించి వివరించారు. అలాగే బాలికల కోసం ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాలను గురించి అవగాహన కల్పించారు. ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించడానికి స్వల్పకాలిక లక్ష్యాలు దీర్ఘకాలిక లక్ష్యాలుగా విభజించుకొని ముందుకు సాగాలని సూచించారు... ఈ కార్యక్రమంలో మహిళా సాధికారికత కేంద్రం కోఆర్డినేటర్ రోజా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్జీవో సంస్థల ప్రతినిధులు జెండర్ స్పెషలిస్ట్ దేవిక పాల్గొన్నారు.

# తంగళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

-ఎన్.సీ.డీ స్క్రీనింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలిc
-రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలిc
-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్c

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 06, తెలంగాణ పత్రిక

వైద్యారోగ్య శాఖ సిబ్బంది క్షేత్ర స్థాయిలో ప్రజలకు అన్ని వ్యాధులపై అవగాహన కల్పించాలని, ఏ.ఎన్.సీ రిజిస్ట్రేషన్లు, ఎన్.సీ.డీ స్క్రీనింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీ.హెచ్.సీ)ని ఇంచార్జి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఓపీ రిజిస్టర్, ల్యాబ్, ఇమ్యూనైజేషన్ గది, ఇన్ పేషెంట్ గదులు,ఇతర గదులు,



ఆవరణలో పరిశీలించారు.ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఏ.ఎన్.ఎం. లతో మాట్లాడి క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, ఏ.ఎన్.సీ రిజిస్ట్రేషన్లు, గర్భిణీల ఆరోగ్య విషయాలపై దృష్టి సారించి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు.ఎన్.సీ.డీ స్క్రీనింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. దీని ద్వారా ముందు గానే వ్యాధి లక్షణాలను గుర్తించి, అవసరమైన చికిత్స అందించడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. రిజిస్టర్ లు అన్ని సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. ప్రసవాల సంఖ్యపై ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణం, పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని వైద్యాధికారికి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# ముంగిట ముగ్గులు.. ఆకాశంలో పతంగులు.. విద్యార్థులకు ఇక ఆటపాటల పండుగ!

-తెలంగాణలో సంక్రాంతి సెలవుల షెడ్యూల్ ఖరారు 10 నుంచి బడులకు సెలవు

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ జనవరి 6 :

తెలంగాణలో పండుగ సంబరం పాఠశాల నుండే మొదలుకానుంది. విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సంక్రాంతి సెలవులపై విద్యాశాఖ స్పష్టతనిచ్చింది. ఈ నెల 10వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా పండుగ సెలవులు ప్రారంభం కానున్నట్లు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ అధికారికంగా ప్రకటించారు.

**వరుసగా వారం రోజులు సందడే సందడి:**

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలకు ఈ నెల 10 (శనివారం) నుంచి 16 (శుక్రవారం) వరకు వరుసగా ఏడు రోజుల పాటు సెలవులు వర్తించనున్నాయి. పండుగ వెలుగులు, పతంగుల సందడి ముగిసిన అనంతరం జనవరి 17వ తేదీన పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి.

**వార్తలోని ముఖ్యాంశాలు:**

సెలవుల కాలం: జనవరి 10 – జనవరి 16 (మొత్తం 7 రోజులు).

తిరిగి ప్రారంభం: జనవరి 17 (శనివారం).

ఎవరికి వర్తిస్తుంది: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని రకాల యాజమాన్యాల స్కూళ్లకు.

ప్రయాణాలకు సిద్ధమవుతున్న కుటుంబాలు:

సాధారణంగా సంక్రాంతికి హైదరాబాద్ వంటి నగరాల నుంచి పల్లెటూళ్లకు వెళ్లే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. సెలవుల ప్రకటన వెలువడటంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ ప్రయాణ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. పండుగ సమయంలో విద్యార్థులు తమ సంస్కృతిని



PROCEEDINGS OF THE DIRECTOR, SCHOOL EDUCATION
TELANGANA, HYD
Present: Dr. E. Naveen Nicolas, IAS.

Rc. No. 615/2/C&T/SCERT/TG/2024 Date: 05.01.2026

Sub: SCERT, Telangana, Hyderabad – Pongal holidays from 10.01.2026 to 16.01.2026 - Orders issued – Reg.

Ref: 1) Memo No. 3663/SE Prog II/A1/2025 dated 06.06.2025 of the Government of Telangana, School Education Department (Academic Calendar 2025-26).
2) G.O. Rt. No. 1715 dated 06.12.2025 of General Administration (SPLE) Department (General Holidays & Optional Holidays for the year 2026).

* * * * *

As per reference 2nd cited, the Pongal festival is observed on 15.01.2026, and 16.01.2026 (Kanuma) is an Optional Holiday as per the list of holidays declared by the GAD, Government of Telangana.

As 16.01.2026 immediately follows the festival, it is decided to extend the Pongal holidays up to 16.01.2026 as per the reference 2nd cited and accordingly, all the schools under all managements shall re- open on 17.01.2026.

Therefore RJDSE Hyderabad, Warangal and all the District Educational officers are requested to take necessary action accordingly.

Director, School Education
Telangana, Hyderabad

To
All the District Educational Officers in the State for necessary action The RJDSEs of Hyderabad & Warangal for necessary action
Copy to ASPD, Samagra Shiksha, TG, Hyderabad for necessary action
Copy to Director, SCERT, TG, Hyderabad for necessary action

తెలుసుకుంటూ, సురక్షితంగా వేడుకలను జరుపుకోవాలని విద్యాశాఖ సూచించింది.

# ప్రజాభిప్రాయమా? పోలీసుల అభయమా?

-భిక్కనూరు రసాయన పరిశ్రమపై వెల్లువెత్తుతున్న నిరసనలు
-ప్రజాభిప్రాయ సేకరణకు పోలీసు బందోబస్తు అవసరమ?
-ప్రజాస్వామ్యంలో ప్రజలకు స్వేచ్ఛ లేదా?
-ప్రజల ప్రాణాల కోసం పట్టించుకోని పాలకులు?

భిక్కనూరు, జనవరి 06 ( తెలంగాణ పత్రికా మండల ప్రతినిధి )

భిక్కనూరు పట్టణ శివారులో ప్రతిపాదిత రసాయన పరిశ్రమ ఏర్పాటు అంశం ఇప్పుడు మండలంలో చిచ్చు రేపుతోంది. ఒకవైపు జిల్లా యంత్రాంగం ప్రజాభిప్రాయ సేకరణకు సిద్ధమవుతుండగా, మరోవైపు ఈ పరిశ్రమ వల్ల తమ బ్రతుకులు ఛిద్రమవుతాయని స్థానిక యువత, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నేడు జరగనున్న ప్రజాభిప్రాయ సేకరణ సభకు జిల్లా అదనపు కలెక్టర్ హాజరవుతున్న తరుణంలో, భిక్కనూరు బంద్‌కు పిలుపునివ్వడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

**-పోలీసు పహారాలో ప్రజాస్వామ్యం?**

సాధారణంగా ప్రజాభిప్రాయ సేకరణ అంటే ప్రజల మనోభావాలను స్వేచ్ఛగా తెలుసుకోవడం. కానీ భిక్కనూరు పరిసరాల్లో కనిపిస్తున్న భారీ పోలీసు బందోబస్తు చూస్తుంటే, ఇది ప్రజాభిప్రాయ సేకరణలా కాకుండా, పరిశ్రమ నిర్వాహకులకు రక్షణ కవచంలా ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల గొంతుకను వినిపించకుండా చేసేందుకే ఈ భారీ బందోబస్తా? అనే ప్రశ్న ఇప్పుడు సామాన్యుల నుంచి వినిపిస్తోంది. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల నిర్ణయానికి విలువ లేనప్పుడు, ఈ తంతు ఎవరి కోసం అనే చర్చ మొదలైంది.

**-పల్లెటూర్ల మనుగడ ప్రశ్నార్థకం**

“దేశానికి పల్లెటూర్లే పట్టుకొమ్మలు“ అని మహాత్మా గాంధీ గారు చెప్పిన మాటలు నేడు కేవలం నినాదాలకే పరిమితమవుతున్నాయి.

రసాయన పరిశ్రమల వల్ల వచ్చే కాలుష్యం భూగర్భ జలాలను, గాలిని విషతుల్యం చేస్తుందని, తద్వారా వ్యవసాయం దెబ్బతింటుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పేరుతో పచ్చని పల్లెలను రసాయనాల విషవలయంలోకి నెట్టడం ఎంతవరకు సమంజసం?




**- యువత గర్జన - బంద్ పిలుపు**

తమ భవిష్యత్తును కాపాడుకునేందుకు భిక్కనూరు మండల యువత ఏకమైంది. పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తూ శాంతియుత మార్గంలో బంద్‌కు పిలుపునివ్వడం, ప్రజాస్వామ్యబద్ధంగా తమ నిరసనను తెలియజేయడమే. పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి లభిస్తుందనేది ఒక వాదన అయితే, ఆరోగ్యం మరియు పర్యావరణం కోల్పోయిన తర్వాత ఆ ఉపాధి ఎవరి కోసం అనేది యువత సూటి ప్రశ్న.

**-నిర్ణయం ఎవరిది?**

ప్రభుత్వం కేవలం పారిశ్రామిక వేత్తల ప్రయోజనాలనే కాకుండా, భూమిని నమ్ముకున్న రైతుల, భవిష్యత్ తరాల యువత ఆకాంక్షలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ప్రజాభిప్రాయ సేకరణ అనేది కేవలం కాగితాల మీద సంతకాలకే పరిమితం కాకుండా, ప్రజల నిజమైన ఆశయాలకు ప్రతిబింబంగా ఉండాలి. బందోబస్తుల మధ్య కాకుండా, బాధితుల గోడు విన్నప్పుడే ప్రజాస్వామ్యానికి అర్థం ఉంటుంది.

# అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు జాబితా నుండి తప్పిపో కూడదు

-రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం
-జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 06 జనవరి

పొరపాటుల్లేని తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో పురపాలక తుది ఓటరు జాబితా రూపకల్పనపై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించిన పొలిటికల్ పార్టీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.మున్సిపల్ ఎన్నికల త్వరలోనే జరిగే అవకాశాలు ఉన్నందున ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా తుది ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జాబితాలో బోగస్ ఓటర్లు ఉండరాదని, అదే సమయంలో అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి తప్పిపోకూడదని అన్నారు.ఓటరు జాబితా స్వచ్ఛత ఖచ్చితత్వం ప్రజాస్వామ్యానికి కీలకమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేల ప్రక్రియలో రాజకీయ పార్టీలు నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని కోరారు. ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులపై అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులో సమర్పించాలని, ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.సవాలుతో కూడుకుని ఉండే ఎన్నికల విధులను ఎంతో అప్రమత్తతో నిర్వహించాలన్నారు. అనంతరం వివిధ పొలిటికల్ పార్టీ ప్రతినిధులు ఓటర్ జాబితాలో అభ్యంతరాలను లేవనెత్తిన అంశాలను కలెక్టర్ సమాధానాలతో నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జయచంద్రారెడ్డి, డిపిఓ యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,మున్సిపల్ కమిషనర్స్,వివిధ పొలిటికల్ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి రెండు మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవాలి

-మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి.



సంగారెడ్డి జనవరి 06 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి సదాశివపేట, మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగరాలని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు మున్సిపాలిటీలను కాంగ్రెస్ గెలుచుకోవాలని ముఖ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇక మూడు సంవత్సరాలు ఉంటుంది కాబట్టి మన ఆయం లోని మన మున్సిపాలిటీలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు. సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలు అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వమే గెలవాలని అలాంటప్పుడు కార్యకర్తలు అందరూ కష్టపడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని సూచించారు. అలాగే టీజీ ఐఐసి చైర్పర్సన్ నిర్మలారెడ్డి మాట్లాడుతూ, రెండు మున్సిపాలిటీలను మనము గెలిచినట్లయితే మన మున్సిపల్ అభివృద్ధి పథంలో ఉంటుందని ఆమె ముఖ్య కార్యకర్తలకు తెలిపారు. ఎక్కడ ఎన్ని మున్సిపాలిటీలు ఉన్నా సదాశివపేట సంగారెడ్డి మాత్రం కాంగ్రెస్ జెండా ఎగరాలని ముఖ్య కార్యకర్తలకు ఆమె పిలుపునివ్వడం జరిగినది. ఈ సమావేశంలో సంగారెడ్డి కొండాపూర్ సదాశివపేట ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## డి.ఎస్.పి నాగేంద్ర చారిని సత్కరించిన సీనియర్ సిటిజన్ అసోసియేషన్



**సిరిసిల్ల టౌన్ జనవరి 6(తెలంగాణ పత్రిక)**

సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారిని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ మంగళవారం ఘనంగా సత్కరించింది. జిల్లా శాఖ పక్షాన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ జనపాల శంకరయ్య, అధ్యక్షులు చేపూరి బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి కోవడం నారాయణ, కోశాధికారి దొంత దేవదాసు, ఉపాధ్యక్షులు శ్రీగాధ మైసయ్య, ఏనుగుల ఎల్లయ్య, అంకారపు జ్ఞానోభా, గజ్జెల్లి రామచంద్రం, గుడ్ల శ్రీధర్ ఇరుకుల దేవేందర్ పాల్గొనగా నూతన బాధ్యతలు స్వీకరించిన డీఎస్పీ నాగేంద్ర చారి కి స్వాగతం పలికి షాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ అసోసియేషన్ డైరీ క్యాలెండర్ ను అందించారు. సీనియర్ సిటిజనులకు సంబంధించిన కేసుల పరిష్కారానికి సహకరించాలని డి.ఎస్.పిని కోరారు. డీఎస్పీ నాగేంద్ర చారి మాట్లాడుతూ తల్లిదండ్రుల పోషణ భారాన్ని చూడని పిల్లలను చట్టరీత్యా చర్యలు తీసుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## సిరిసిల్లలో శరవేగంగా కొనసాగుతున్న మార్కండేయ దేవాలయం పనులు




**తెలంగాణ పత్రిక సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణంలోని ప్రసిద్ధ మార్కండేయ స్వామి దేవాలయ అభివృద్ధి పనులను నూతన పద్మశాలి సంఘం అధ్యక్షులు దూడం శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ, సంప్రదాయ శిల్పకళకు తగ్గట్లుగా దేవాలయాన్ని అత్యంత వైభవంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేలా గర్భగుడి, మండపాలు, పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. పనులు పూర్తయ్యాక సిరిసిల్లలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను అందించే కేంద్రంగా మారుతుందని, పట్టణానికి ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తుందని పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులు దూడం శంకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. దేవాలయ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అరే క్షత్రియ నూతన కార్యవర్గం ఎన్నిక

**చందుర్తి, జనవరి 06, తెలంగాణ పత్రిక.**



చందుర్తి మండలం రామారావు పల్లి గ్రామంలో అరే క్షత్రియ కుల సంఘం సభ్యులు మంగళవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుండెకర్ల నాగేశం, ఉపాధ్యక్షులుగా మొకెడి మల్లేశం, కార్యదర్శిగా శివుని నాగరాజు, కోశాధికారిగా భూతల తిరుపతి, క్యాషియర్ ఎంద్రాల శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గుండెకార్ల నాగేశం మాట్లాడుతూ, గ్రామ అరే క్షత్రియ సంఘాన్ని సంఘ సభ్యులను ప్రతి కార్యక్రమంలో అందరిని కలుపుకుంటూ,, సంఘంలో వున్న సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తానని, తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు వడిజె దశరథం, వడిజె జలందర్, వడిజె తిరుపతి, వడిజె విద్యాసాగర్, భూతల తిరుపతి, భూతల శ్రీనివాస్, శివుని కుమార్, శివుని నాగరాజు, శివుని శేఖర్, మొకేడి బాపు రావు, మొకేడి మల్లేశం, మొకేడి చిన్న మల్లేశం, మొకేడి మధు, ఎంద్రాల రాజయ్య, ఎంద్రాల శ్రీనివాస్, కందారపు రాములు, కందారపు రాజిరెడ్డి, గుండెకర్ల రాములు, గుండెకర్ల పెద్ద నాగేశం, గొజ్జిగారి గంగయ్య, గొజ్జిగారి సంజీవ్, లొల్లటి రఘుపతి, లొల్లటి పెద్ద రాములు, లొల్లటి చిన్న రాములు, లొల్లటి సత్తయ్య, వడిజె నర్సింగం, గుండెకర్ల రజినీకాంత్, వరికెలి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# యాప్ ఆధారిత డిపాజిట్లతో 850 కోట్ల మోసం

-మొదటిపేజీ తరువాయి: ముంబయిలో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే అమర్‌దీప్‌పై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ నుంచి ఆయన ముంబయికి చేరుకోవడంతో ఇమిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకొని తెలంగాణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. డిజిటల్ డిపాజిట్ల పేరిట అమర్‌దీప్ రూ.850 కోట్లు వసూలు చేసినట్లు అధికారులు గుర్తించారు. యాప్ ఆధారిత డిపాజిట్లతో ఫాల్కన్ సంస్థ భారీ కుంభకోణానికి తెరతీసింది. షేర్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో ప్రజలను అమర్ మభ్యపెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. స్కామ్ వెలుగులోకి రాగానే అమర్‌దీప్ దంపతులు దుబాయ్‌కి పారిపోయారు. ఈ కేసులో ఇప్పటికే సీఈవో, అమర్‌దీప్ సోదరుడిని అధికారులు అరెస్ట్ చేశారు. ఫాల్కన్ ఇన్‌వాయిస్ డిస్కౌంటింగ్ పేరిట భారీ పెట్టుబడి మోసానికి పాల్పడినట్లు సీఐడీ పోలీసులు తెలిపారు. నకిలీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా మోసాలు చేశారని.. ప్రముఖ ఎంఎన్‌సీల పేర్లతో ఫేక్ ఇన్‌వాయిస్ ఒప్పందాలు చేసుకున్నట్లు గుర్తించామన్నారు. దాదాపు 7,056 మంది డిపాజిటర్లు.. అందులో 4,065 మంది బాధితులు ఉన్నారని తెలిపారు. తక్కువ కాలంలో ఎక్కువ పెట్టుబడి వచ్చేలా బాధితులను ఆకర్షించారన్నారు. ఇప్పటి వరకు 11 మంది నిందితులను అరెస్ట్ చేశామని.. వీరిలో డైరెక్టర్లు, ఎగ్జిక్యూటివ్‌లు, చార్టర్డ్ అకౌంటెంట్‌లు ఉన్నారని తెలిపారు. 12 ప్లాట్లు, 4 లగ్జరీ కార్లు, నగదు, బంగారం, షేర్లను సీజ్ చేసినట్లు వివరించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

**-నెల రోజుల్లో 280 ఇండ్లు ప్రారంభానికి సిద్ధం చేయాలి**
**-ప్రతి ఎంపీడీఓ రోజూ 10 ఇండ్ల పురోగతిని పరిశీలించాలి, లబ్ధిదారులతో సమావేశం కావాలి**
**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 06, తెలంగాణ పత్రిక**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై హౌసింగ్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఏఈలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఇంచార్జి కలెక్టర్ సమావేశమయ్యారు.ముందుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై మండలాల వారిగా సమీక్ష చేశారు. జిల్లాలో ఇప్పటిదాకా మొత్తం 7,408 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని వెల్లడించారు. 5,571 ముగ్గు పోశామని, 4,544 ఇండ్లు బేస్మెంట్ లెవెల్లో, 3,193 ఇండ్లు గోడల లెవెల్ లో, 2,370 స్లాబ్ లెవెల్ లో ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ వెల్లడించారు. ముగ్గు పోసిన వారితో ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వారిని గోడల వరకు, అక్కడి నుంచి స్లాబ్ లెవెల్ కు, తుది దశ పనులు పూర్తి చేసేలా.. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రతి ఎంపీడీఓ ప్రతి రోజూ 10 ఇండ్ల పురోగతిని పరిశీలించాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమావేశం కావాలని సూచించారు. తాను ఏదో ఒక మండలంలో ఆకస్మిక తనిఖీ చేస్తానని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులకు ఇటుకలు ఇతర సామగ్రి అందుబాటులో ఉండేలా.. సరైన ధరకు వచ్చేలా హౌసింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మేస్త్రీలు, వడ్రంగి ఇతర పని వారి వివరాలు, ఫోన్ నంబర్లు అందుబాటులో పెట్టి ఇబ్బందులు దూరం చేయాలని సూచించారు. లబ్ధిదారుల నుంచి ఇంటి నిర్మాణ పనుల అడ్వాన్స్ తీసుకొని వెళ్ళిపోయిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పనులు వినియోగించుకునేందుకు అవకాశం ప్రభుత్వం కల్పించిందని, సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఎంపీడీఓలు ఆదేశించారు. పురోగతిలో ఉన్న ఇండ్ల ఫోటోలు ఎప్పటికప్పుడు హౌసింగ్ ఏఈలు ఆన్లైన్ లో అప్ లోడ్ చేయాలని, లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో ప్రతి డబ్బు జమ అవుతున్నాయని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లపై వచ్చిన దరఖాస్తులను ఆయా ఎంపీడీఓలు పరిష్కరించాలని ఆదేశించారు.

**అధికారులకు అభినందన**

బోయినపల్లి మండలంలో 23 ఇందిరమ్మ ఇండ్లు, తంగళ్ళపల్లి మండలంలో 14 పూర్తి చేసిన ఎంపీడీఓలు, హౌసింగ్ అధికారులను అభినందించారు. మిగితా మండలాల వారు ప్రణాళిక ప్రకారం ఇండ్లను పూర్తి చేయించాలని సూచించారు. పూర్తి అయిన ఇండ్లను గృహ ప్రవేశానికి సిద్ధం చేయాలని పిలుపు నిచ్చారు. రానున్న నెల రోజుల్లో జిల్లాలో మొత్తం 280 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు.సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్, మండల ప్రత్యేక అధికారులు గీత, అఫ్జల్ బేగం, లక్ష్మీరాజం, రవీందర్ రెడ్డి, హనుమంతు, షరీఫుద్దిన్, రామకృష్ణ, క్రాంతి, నజీర్ అహ్మద్, ఎంపీడీఓలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వే పరికరాలతో కచ్చితమైన కొలతల వివరాలు

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్‌**
**-పెన్ టెక్స్ రోవర్స్ పరికరాలు ప్రారంభం**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 06, తెలంగాణ పత్రిక**



అధునాతన పెన్ టెక్స్ రోవర్స్ సర్వే పరికరాలతో ఇండ్ల, స్థలాల కచ్చితమైన కొలతల వివరాలు అందుబాటులోకి వస్తాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. సర్వే అండ్ సెటిల్మెంట్ శాఖ హైదరాబాద్ నుంచి కేటాయించిన మూడు పెన్ టెక్స్ రోవర్స్ సర్వే పరికరాలు జిల్లాకు చేరుకోగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఇన్స్పెక్టర్ అఫ్ సర్వే శ్రీనివాస్ తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వేములవాడ మున్సిపల్ పరిధిలో నక్ష భూసర్వే కార్యక్రమం కింద పట్టణంలోని అన్ని గృహ, ఇతర అన్ని వివరాలను పెన్ టెక్స్ రోవర్స్ సర్వే పరికరాలతో కచ్చితమైన కొలతల వివరాలు నమోదు అవుతాయని వెల్లడించారు. దీంతో ప్రతి ఒక్క ఇంటి సరిహద్దులు, ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, ఇతర ఖాళీ స్థలాల విస్తీర్ణం వివరాలు ఈ పరికరం ద్వారా సర్వే చేస్తారని, ఆ వివరాలు శాటిలైట్ లో నమోదు అయి, కచ్చితమైన సమాచారం అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఇద్దరు డిప్యూటీ సర్వే ఇన్స్పెక్టర్స్ వెంకటాచారి, వెంకటరత్నం, ఐదుగురు సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లకు పెన్ టెక్స్ రోవర్స్ సర్వే పరికరాలపై కంపెనీ బాధ్యుడు మూర్తి శిక్షణ ఇచ్చారు.కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాం రెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఓటర్ జాబితాలో అభ్యంతరాలపై తెలియజేయాలి

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 06, తెలంగాణ పత్రిక**



రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో విడుదల చేసిన ఓటర్ జాబితాలో అభ్యంతరాలు ఉంటే ఈ నెల 9వ తేదీ సాయంత్రం 05.00 గంటల లోగా తెలియజేయాలని చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో ఇటీవల విడుదల చేసిన ఓటర్ జాబితా పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఇంచార్జి కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. గత నెల డిసెంబర్ 30వ తేదీన రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి ఓటర్ జాబితాను సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో డౌన్ లోడ్ చేసారని, దానిని గత నెల 31వ తేదీన వార్డుల వారీగా సిద్ధం చేశారని, జనవరి 01వ తేదీన రెండు మున్సిపల్ కార్యాలయాల్లోని నోటీస్ బోర్డులపై జాబితా అందుబాటులో పెట్టామని వెల్లడించారు. రాజకీయ పార్టీలతో జిల్లాలోని రెండు మున్సిపల్ కార్యాలయాల్లో ఈ నెల 05 వ తేదీన మీటింగ్ పెట్టామని వివరించారు. సిరిసిల్లలో మొత్తం 39 వార్డులు ఉన్నాయని, 39,942 మంది పురుష ఓటర్లు, 42,011 మహిళా ఓటర్లు, 06 ఇతర ఓటర్లు ఉన్నారని, వేములవాడలో మొత్తం 28 వార్డులు 19,580 మంది పురుష ఓటర్లు, 21,279 మంది మహిళా ఓటర్లు, ఇతరులు 18 మంది ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 1,22,836 మంది ఓటర్లు ఉన్నారని ఆమె తెలిపారు. ఓటర్ జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ ల్లో ఈ నెల 9వ తేదీ సాయంత్రం 05.00 గంటల లోగా తెలియజేయాలని సూచించారు. అభ్యంతరాలను ఆయా మున్సిపల్ కమిషనర్లు సీల్డ్ కవర్లో ఈఆర్ఓలకు పంపించాలని ఆదేశించారు.ఈ నెల 10 వ తేదీన తుది ఓటర్ జాబితా విడుదల చేస్తామని ఆమె వెల్లడించారు. పలు పార్టీల ప్రతినిధులు డబుల్ ఓటర్లు, చనిపోయిన వారి ఓటర్ల తొలగింపు, వార్డులో సీరియల్ నంబర్ వారిగా ఓటర్ జాబితా ఉండాలని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సూర దేవరాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోపి, బీఆర్ఎస్ ప్రతినిధి జిందం చక్రపాణి, బీఎస్పీ ప్రతినిధి ఏ రమేష్, టీడీపీ ప్రతినిధి తీగల శేఖర్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, డీ టీ సీ పీ ఓ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# చైనీస్ మాంజాపై ఉక్కుపాదం

**-విక్రయించినా,నిల్వ ఉంచినా క్రిమినల్ కేసులు**

**-భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 6**

సంక్రాంతి పండుగ వేళ నిషేధిత చైనీస్ మాంజా విక్రయాలు,వాడకంపై కఠిన చర్యలు తీసుకొనబడుతాయని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనను విడుదల చేశారు.పక్షుల స్వేచ్ఛకు,అమాయక వాహనదారుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తున్న ఈ ప్రమాదకరమైన మాంజాను ఎవరైనా రహస్యంగా విక్రయించినా,నిల్వ ఉంచినా ఉపేక్షించే ప్రసక్తే లేదని అన్నారు.నిబంధనలు అతిక్రమించిన వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పండుగ పూట గాలిపటాలు ఎగురవేయడం సంప్రదాయమే అయినప్పటికీ,అది ఇతరుల ప్రాణాలకు ముప్పుగా మారకూడదన్నారు.చైనీస్ మాంజా పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తుందని తెలిపారు.ఇది మట్టిలో కలిసిపోక ఏళ్ల తరబడి అలాగే ఉండిపోతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ చట్టం-1986 ప్రకారం ప్రభుత్వం చైనీస్ మాంజా తయారీ,విక్రయం,నిల్వ,వినియోగంపై పూర్తిస్థాయి నిషేధం విధించడం జరిగిందని సూచించారు. ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేసేందుకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినామని తెలిపారు.భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా అన్ని గాలి పటాల విక్రయ కేంద్రాలు,చిన్న కిరాణా దుకాణాలు,అనుమానిత గోదాములపై స్థానిక పోలీసులతో సంయుక్తంగా ఆకస్మిక దాడులు నిర్వహిస్తామని అన్నారు.కేవలం విక్రయదారులే కాకుండా,ఇతర రాష్ట్రాల నుంచి భద్రాచలానికి అక్రమంగా ఈ నిషేధిత మాంజాను రవాణా చేస్తున్న ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీలు,పార్శిల్ సర్వీసులపైనా నిఘా పెంచామని,వారి ప్రమేయం ఉన్నట్లు తేలితే ఏజెన్సీ యజమానులపైనా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.చైనీస్ మాంజాలో ప్లాస్టిక్,ఇతర సింథటిక్ పదార్థాలతో పాటు గాజు పెంకుల మిశ్రమం పూతగా ఉంటుందని,దీని వల్ల ద్విచక్ర వాహనదారుల మెడలు తెగిపోవడంతో పాటు,పిల్లల వేళ్లు తెగిపోయే ప్రమాదం ఉందని అన్నారు.అంతేకాకుండా,ఇందులో ఉండే మెటాలిక్ పదార్థాల వల్ల విద్యుత్ తీగలకు తగిలినప్పుడు షాక్ కొట్టి పిల్లలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.పట్టణ పౌరులు కూడా




సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని పోలీస్ శాఖ తరపున విజ్ఞప్తి చేశారు. తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా గుట్టుచప్పుడు కాకుండా నిషేధిత చైనీస్ మాంజా విక్రయిస్తున్నట్లు లేదా నిల్వ చేసినట్లు గమనిస్తే వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి గానీ,ఏఎస్పీ కార్యాలయ ఫోన్ నంబరు 8712682104 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# మెదక్ అభివృద్ధియే ధ్యేయంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కృషి





**-ఎమ్మెల్యే విజ్ఞప్తి కి సీఎం రేవంత్ రెడ్డి సానుకూల స్పందన**

**-మున్సిపాలిటీకి రూ 84.24 కోట్ల రిలీజ్ చేసిన సీఎం**

**-రెండు మూడు రోజుల్లో జీవో రిలీజ్**

**-గత పాలకులు అభివృద్ధి పేరిట కాగితాలే ఇచ్చారు**

**-మెదక్ ను ఏడ్యూకేషన్ హాబ్ గా తీర్చిదిద్దుతాం**

**-మాజీ మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్**

**మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 06జనవరి**

మెదక్ నియోజకవర్గ అభివృద్ధియే ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు విజన్ అని,ఎమ్మెల్యే కృషి తో మెదక్ పట్టణాన్ని సుందరనందన వనంగా తీర్చిదిద్దుతామని మాజీ మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రావు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్ తెలిపారు. మంగళవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లతో వారు మాట్లాడారు. యువ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి మెదక్ అభివృద్ధి కి నిధులు కోరరాని, సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి రూ 84.24కోట్లు రిలీజ్ చేశారని, రెండు మూడు రోజుల్లో జీవో వస్తుందని
త్వరలోనే ఎమ్మెల్యే చేతుల మీదుగా పనులు ప్రారంభిస్తామన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పల్లెలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నారు గత సర్కార్ అప్పులు చేసినప్పటికి సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారని తెలిపారు. మెదక్ ను సుందర నందన వనంగా తీర్చిడిద్దడమే ఎమ్మెల్యే సంకల్పమన్నారు. మెదక్ అభివృద్ధి విషయంలో లో ఏలాంటి రాజీలేదన్నారు గత పాలకులు పిట్లం చెరువు ను మినీ ట్యాంక్ బండ్ చేస్తామని చెప్పి ఎక్కడిపనులు అక్కడే ఆపేసి వెళ్లిపోయారని విమర్శించారు.పట్టణంలో కల్వర్టులు నిర్మించడంలో గత పాలకులు పూర్తిగా విఫలమాయ్యారన్నారు. అభివృద్ధి పేరిట గత సర్కార్ కాగితాలు మాత్రమే రిలీజ్ చేసిందని, తాము మాటల్లో కాదు చేతల్లో పనులు చేసి సిసి రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి లకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.
మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని బిఆర్ఎస్ అప్పుల రాష్ట్రంగా అప్పగించినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతూ తెలంగాణ ను అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారన్నారు.గత పదేండ్ల లో పాలించిన పాలకులు మెదక్ అభివృద్ధి చేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. యువ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు మెదక్ ను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. మెదక్ రూపురేఖలు మార్చేందుకు ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. మెదక్ పట్టణ అభివృద్ధి కి పెద్ద మొత్తంలో నిధులు తీసుకురావడంలో ఎమ్మెల్యే సఫలికృతులయ్యారని కొనియాడారు.కొత్తగా మెదక్ లో మున్సిపల్ షాపింగ్ కాశీప్లెక్స్ ను నిర్మిస్తామన్నారు. మెదక్ లో రెండు కేబుల్ బ్రిడ్జిలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వ్యాపార రంగాన్ని చేస్తున్నామని, తద్వారా మెదక్ లో షాపింగ్ మాల్స్ వెలుస్తున్నాయన్నారు. మెదక్ ను ఏడ్యూకేషన్ హాబ్ గా తీర్చిదిద్దెందుకు ఎమ్మెల్యే రోహిత్ రావు కంకణబద్దులై ఉన్నారని తెలిపారు. పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ వచ్చాయాంటే ఎమ్మెల్యే కృషి ఉందన్నారు.ఇంకా ఎన్నో షాపింగ్ మాల్స్ వచ్చేందుకు రెడీగా ఉన్నాయన్నారు. రూ 33కోట్లతో చర్చిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రూ 50 కోట్లతో పట్టణంలోని ఆయా వార్డుల్లో పనులు జరుగుతున్నాయన్నారు. ఏడుపాయాల్లో ను అభివృద్ధి చేసేలా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారన్నారుమున్సిపల్ ఏర్పాటు నుంచి ఇంత పెద్ద నిధులు రావడం మొదటి సారి అని తెలిపారు. పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతా రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడూరి ఆంజనేయులు, ముత్యం గౌడ్,బొజ్జ పవన్ తాహేర్ ఆలీ, గాడి రమేష్, దయా సాగర్, నితీష్, ఉమర్,దేవులా, ప్రవీణ్, నాగరాజు,అమిర్, బాలరాజ్ యాదవ్, స్వరూప, చింతల శ్రీను, ముజాంబిల్, మైసన్ తదితరులు ఉన్నారు.

# సీపీఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి-ఎస్ కె షాబీర్ పాషా

**తెలంగాణ పత్రిక దమ్మపేట మండల ప్రతి నిధి జనవరి 6**

సీపీఐ శతజయంతి ఉత్సవాలలో భాగంగా మంగళవారం ప్రచార జాతా దమ్మపేట లో నిర్వహించటం జరిగింది ఈ సందర్భంగా ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పోరాడే ది సీపీఐ మాత్రమే అని దేశ స్వాతంత్ర్య పోరాటంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందన్నారు. కార్మిక, కర్షక, ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీ సీపీఐ అన్నారు అ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్ కె షబీర్ పాషా అన్నారు.1925 లో పుట్టిన సీపీఐ పార్టీ భారత గడ్డ మీద 100 వసంతాలు పూర్తి చేసుకుంది అని అన్నారు,ఈ నెల 18 న సీపీఐ స శతజయంతి ఉత్సవాల ముగింపు సభ ఖమ్మం లో జరగనుంది అని అ సభ కు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చిన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .అనంతరం సీపీఐ సీనియర్ నాయకుడు యార్లగడ్డ భాస్కర్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కామ్రేడ్ భాస్కర్ రావు పార్టీ కి చేసినటువంటి సేవలను కొనియాడారు,ఆయన ఆశయ సాధనకు పార్టీ శ్రేణులు కార్మికులు రైతులు కమ్యూనిస్ట్ లు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలోడ. రాష్ట్ర నాయకులు ముత్యాల విశ్వనాథం కల్లూరు వెంకటేశ్వరరావు మున్నా లక్ష్మి కుమారి జిల్లా నాయకులు వేల్పుల మల్లికార్జున్ అజిత్ రాము



దమ్మపేట మండల కార్యదర్శి సుంకిపాక ధర్మ శివకృష్ణ ఈశ్వరరావు మణికంఠ సాయి లక్ష్మీనారాయణ సత్యనారాయణ ప్రజానాట్యమండలి కళాకారులు మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నాగిరెడ్డిపేట తహశీల్దార్ కార్యాలయంలో

# ఏసీబీ అధికారుల దాడులు



**కామారెడ్డి ,జనవరి 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం ఏసీబీ అధికారులు దాడులు జరిపారు.కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం ఏసీబీ అధికారులు దాడులు జరిపారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తి తన భూమి సమస్య పరిష్కారం కోసం రెవెన్యూ అధికారులను సంప్రదించగారెవెన్యూ అధికారులు ఆ వ్యక్తి వద్ద నుంచి భారీగా లంచం డిమాండ్ చేయడంతో, విసుగెత్తిన చెన్నూరి అజయ్ అనే వ్యక్తి బాధితుడు తనను 50 వేలు డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులకు సమాచారం అందించాడు. దీంతో ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో దాడులు జరిపి రెవెన్యూ అధికారులను విచారణ జరుపుతున్నారు. విచారణ జరిపిన అనంతరం పూర్తి వివరాలను వెల్లడిస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు.

# ప్రజాబాట కార్యక్రమంలో ఏషాల సురేందర్ పర్యటన

**తెలంగాణ దినపత్రిక: జనవరి 6.బోధన్ మండలం:**

బోధన్ పట్టణ రాకాసిపేట్ పదో వార్డులోనీ. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున బిజెపి పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఏషాల సురేందర్ పర్యటించి కాలనీ వాసులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను తెలుసుకొని కాలనీలోనీ నెలకొని ఉన్న విద్యుత్ సమస్యలను ప్రభుత్వ శాఖ అయినటువంటి ఏఈ, అధికారికి విన్నపించడం జరిగింది. ప్రజాబాట కార్యక్రమం భాగంగా ఏఈ, సానుకూలంగా స్పందించి సమస్యలను తక్షణమే పరిష్కారానికి త్వరలోనే తోడ్పాటు అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఏశాల సురేందర్, విద్యుత్ శాఖ సిబ్బంది కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ పట్టణంలోని చావి డి వద్ద గల బస్తి దవఖానను పరిశీలించిన బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహా



**తెలంగాణ పత్రిక బోధన్ మండలం. ప్రెస్ రిపోర్టర్ మోహన్.**

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని చావడి వద్ద గల బస్తి దవఖానను పరిశీలించిన బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహా మరియు ఇతర సిబ్బంది. త్వరలో ప్రారంభించనున్నఈ బస్తి దవాఖానను సంబంధించిన పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు తర్వాత అతని పల్లి లోని పంచాయతీ భవనాన్ని మరియు క్రీడా కాంప్లెక్ స్ భవనాన్ని కూడా పరిశీలించారు. ప్రస్తుతం ప్రైవేటు భవనాలలో నిర్వహిస్తున్న కార్యాలయాలను ఏవి అయితే కాలీగా ప్రభుత్వ భవనాలు ఉన్నాయా వాటిలోకి భవనాలనుమార్చేందుకు అవసరమైన ఏర్పాట్లపై దృష్టి పెట్టినట్లు భోజనం సభ కలెక్టర్ వికాస్ మహా తెలిపారు

తెలంగాణ పత్రిక



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన షబ్బీర్ అలీ



కామారెడ్డి, జనవరి 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ బీబీపేట మండలాల్లోని పదిమంది నిరుపేదలకు అత్యవసరసికిచ్చల కోసం సీఎం సహాయనిధి నుండి సుమారు నాలుగు లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా శబరి మాట్లాడుతూ నిరుపేదలు అత్యవసర సమయంలో చికిత్సల కోసం సీఎం సహాయనిధి నుండి నిధులు ఇప్పించడానికి ఎల్లప్పుడు తాను సిద్ధంగా ఉంటానని దీనికోసం తన కార్యాలయంలో తన పీఏ ను కలిసి వివరాలు అందజేస్తే వారికి సహాయం అందే విధంగా చూస్తామని ఈ అవకాశాన్ని అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో దోమకొండ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, దోమకొండ సర్పంచ్ ఐరన్ ఈ నర్సయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనంతరెడ్డి ముత్యంపేట శ్రీనివాస్ జనార్ధన్ సీతారాం మధు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ మున్సిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్ సమస్యలను పరిష్కరించే అధికారం మాకు లేదు



తెలంగాణ పత్రిక. ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్ మండలం.

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని మునిసిపల్ కార్యాలయంలో ఎన్నికల సందర్భంగా అన్ని పార్టీల నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈరోజు ఓటరు జాబితాలో ఉన్న సమస్యలపై సుదీర్ఘమైన చర్చ జరిగింది. అన్ని పార్టీల నాయకులు ఓటర్ జాబితాలో ఉన్న సమస్యలను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు బోధన్ మున్సిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్ ఆ సమస్యలను పరిష్కారం చేసే అధికారం తనకు లేదని స్పష్టం చేశారు రాతపూర్వకంగా రాసిస్తే తను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు దీంతో సమావేశంలో కొంత గందరగోళం మొదలైంది. సమస్యలు పరిష్కరించే అధికారం లేనప్పుడు సమావేశం ఎందుకు నిర్వహించాలని వివిధ పార్టీ నాయకులు మున్సిపల్ కమిషనర్ను ప్రశ్నించారు ఇంతలో సమావేశం రస బసగా మారింది. వివిధ పార్టీ నాయకులు అందరూ సమావేశం నుండి బయటకు వెళ్లిపోయారు.

# సంపూర్ణ సురక్ష కేంద్ర సేవలను రోగులు వినియోగించుకోవాలి



కామారెడ్డి ,జనవరి 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి , సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రామారెడ్డి లో హెపటైటిస్ బి ,సి,1097 సేవలు, సిఫిలిస్ వంటి వ్యాధుల పైనఅవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా ఇప్పటివరకు జరుగుతున్నటువంటి ఐసీటీసీ సేవలతో పాటుగా కొత్తగా ప్రారంభించిన సంపూర్ణ సురక్ష కేంద్రం నుండి హెచ్ఐవి సేవలు కాక, పైన తెలిపిన అన్ని సర్వీసులు కూడా ఉచితంగా నిర్ధారించి తగినటువంటి సేవలను రెండు సంవత్సరాల వరకు ఫాలోఅప్ చేసి పరీక్షలుచేస్తామని, అలాగే కౌన్సెలింగ్ సేవలు,మందులు, మరియు తగిన సర్వీసులు అందించబడతాయని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో ఈరోజు మీటింగ్ సందర్భంగా సర్వీసెస్ గురించి వివరించి సేవలు అందరికీ అందుబాటులోకి ఉంటాయని చెప్పి చెబుతూ సమన్వయ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ భీమన్న, జార్జ్, సూపర్వైజర్ జానకి మేడం ఐసిటీసి కౌన్సిలర్ నాగరాజు, సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ శ్రీనివాస్ గౌడ్,, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# కేటీఆర్ చే సర్పంచుల ఆత్మీయ సన్మాన సభకు భారీగా తరలిన బిఆర్ఎస్ శ్రేణులు





దేవరుప్పుల, జనవరి 6 (తెలంగాణ పత్రిక):

జనగామ జిల్లా కేంద్రంలోని భ్రమరాంబ ఫంక్షన్ హాల్ లో మంగళవారం కేటీఆర్ చే జిల్లాస్థాయి సర్పంచుల ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమానికి దేవరుప్పుల మండలం లోని పలు గ్రామాల నుంచి బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల నుంచి భారీ సంఖ్యలో శ్రేణులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ముందుగా సింగరాజు పల్లి గ్రామానికి చేరుకున్నారు. సింగరాజుపల్లి వద్ద బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామ్ రెడ్డి, బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, మండల అధ్యక్షుడు తీగల దయాకర్ లు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. బైకు ర్యాలీతో వెళ్లిన శ్రేణులు జనగామ బైపాస్ నుంచి పెంబర్తి కి చేరుకున్నారు. అక్కడ బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు, రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యలకు ఘన స్వాగతం పలికారు. అక్కడ నుంచి కేటీఆర్ తో ర్యాలీగా బయలుదేరి భ్రమరాంబ ఫంక్షన్ హాలుకు చేరుకున్నారు. భువనగిరి నుంచి పల్లా సుందర్ రామిరెడ్డి భారీ కటౌట్లతో జనగామ ఫంక్షన్ హాల్ వరకు కేటీఆర్ కు ఘన స్వాగతం పలికారు. సుందర్ రామ్ రెడ్డి ఏర్పాటు చేసిన భారీ కటౌట్ లను జిల్లా వ్యాప్తంగా అందరిని ఆకర్షించాయి. అదేవిధంగా బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ జనగామ పట్టణ కేంద్రంలో పుదీన, గులాబిపూలతో ఏర్పాటు చేసిన భారీ పూలమాలను క్రేన్ ద్వారా కేటీఆర్ కు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత శ్రీకాంత్ గౌడ్ ఆయన వాహనం పైకి ఎక్కి కేటీఆర్ కు గులాబి కండువాను కప్పారు. అనంతరం భ్రమరాంబ ఫంక్షన్ హాల్ లో జరిగిన సర్పంచుల ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పక్షాన మండలంలోని పలు గ్రామాలలో గెలుపొందిన 17 మంది సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు కేటీఆర్ చే ఘన సన్మానం పొందారు.

# పార్టీల ప్రతినిధులతో మున్సిపల్ ఓటర్ల జాబితాపై సమావేశం నిర్వహించిన కలెక్టర్

కామారెడ్డి, జనవరి 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఐ.ఏ.ఎస్., జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్, కామారెడ్డి ఆధ్యక్ష్యతన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మునిసిపల్ ఎన్నికల ముసాయిద ఓటర్ జాబిత పై సమావేశము నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశములో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు గురించి



అభ్యంతరాలు తెలిపినారు మరియు సూచనలు చేసినారు. ఇట్టి అభ్యంతరాలను , సూచనలను త్వరగా పరిశీలించి నిర్ణయించిన గడువులోపు తగు చర్యలు తీసుకోవాలని మునిసిపల్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగినది. ఈ సమావేశములో అధనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), అధనపు కలెక్టర్ (రెవెన్యూ), రాజస్వ మండల అధికారి, కామారెడ్డి, తహసీల్దార్, కామారెడ్డి, పరిపాలన అధికారి, కలెక్టర్ కార్యాలయము, కామారెడ్డి, మునిసిపల్ కమీషనర్, కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇచ్చట వాహనాలను అద్దెకు ఇవ్వబడును

**-పంచాయితీ ట్రాక్టర్ ను అక్రమ మట్టి తోలకాలకు వినియోగింపు?**

**-ఇష్టను సారంగా పెత్తనాలు కొనసాగిస్తున్న ప్రైవేటు వ్యక్తులు**

**-విధుల్లో పంచాయతీ సెక్రెటరీ ఉన్నట్టా! లేనట్లా!**

**-పేరుకే ప్రభుత్వం పెత్తనం అంత ప్రైవేటు వ్యక్తులేనా?**

**-వినాయకపురం పంచాయతీలోని వింత ఘటనలు!**

అశ్వారావుపేట జనవరి 6 తెలంగాణ పత్రిక

గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి పంచాయతీలోని పారిశుభ్యం కొరకు నిధులు ద్వారా వాహనాలను కొనుగోలు చేసి వాటి ద్వారా చెత్తను తరలించే పని కి శ్రీకారం చుట్టింది. ఇటువంటి వాహనాలు కేవలం ఆయా పంచాయితీ చెత్త సేకరణకే తప్ప మిగిలిన పనులకు వినియోగించరాదని నిబంధనలను సడలించిన సంగతి అందరికీ తెలిసిందే! అంతేకాకుండా ప్రైవేటు వ్యక్తులు అట్టి వాహనాలను ఇతర పనులకు వినియోగిస్తే కఠిన శిక్షలు కూడా విధించే విధంగా పంచాయతీ సిబ్బంది చర్యలు చేపట్టే పరిస్థితి కూడా తెలంగాణ రాష్ట్రం ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అటువంటి నిబంధనలను సైతం కొందరు కండవాలు మార్చిన నాయకులు సొంత నిర్ణయాలతో అక్రమ మట్టి తవ్వకాలకు సైతం వినియోగించి సొమ్ము చేసుకున్న ఘటనలు మండలంలో సంచలనం సృష్టిస్తుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని వినాయకపురం గ్రామం నందు పంచాయతీ ట్రాక్టర్లను అక్రమ మట్టి రవాణాలకు వినియోగించడం ఆయా ప్రాంతంలో సంచలన సృష్టిస్తుంది. నిజానికి మట్టి తోలకాలు తెలంగాణ రాష్ట్రంలోని పూర్తిగా నిషేధం అయినప్పటికీ వాటిని ప్రభుత్వ వాహనాలను వినియోగించడం పూర్తిగా విరోధమే పంచాయతీలోని నిధులు లేక చెత్త సేకరణ రెండు రోజులకు ఒకసారిగా వాహనాలు వినియోగించి సేకరించిన చెత్తను వేరే ప్రాంతానికి తరలించే పరిస్థితి ఉన్నప్పటికీ కొందరు ప్రైవేటు వ్యక్తులు యదేచ్ఛగా అట్టి పంచాయతీ వాహనాలను అక్రమ మట్టి తోలకాలకు వినియోగించడం పెద్ద దుమారం లేపుతుంది.

**అసలు పంచాయతీలో అధికారి ఉన్నట్టా! లేనట్టా!**

ప్రతి పంచాయతీలోని ప్రభుత్వం ఒక కార్యదర్శి







నియమించి దినసరి కూలీల ద్వారా పారిశుద్ధ్య పనులు నిర్వహించడం సర్వసాధారణం అంతేకాకుండా వాహనం కొనుగోలు చేసిన సందర్భంలో కూడా ఒక డ్రైవర్ని సైతం ఏర్పాటు చేసి వారికి జీతభత్యాలు మరియు వాహనానికి నడపడం డీజిల్ వంటి సౌకర్యాలను సంబంధిత అధికారైన కార్యదర్శి ఆధ్వర్యంలో కొనసాగే విధంగా ఆదేశాలు అమలు చేసింది ప్రభుత్వం డిసెంబర్ 22వ తారీకు కొత్త సర్పంచులు ప్రమాణ స్వీకారాలు చేసిన నాటి నుండి వినాయకపురం పంచాయతీ కార్యాలయంలో ప్రవేటు వ్యక్తుల హవాతో రోజుకు ఏదో ఒక సంఘటన పత్రికలో ప్రచురించడం జరుగుతుంది. దీని వెనక జరిగేదంతా ప్రైవేటు వ్యక్తుల హవా నడపడమే దీనికి కారణం గత పది రోజుల క్రితం కొందరు ప్రైవేటు వ్యక్తులు ఎలక్ట్రిషన్ ద్వారా వీధి దీపాలు అమర్చే సందర్భంలో విద్యుత్ శాఖ గురై తీవ్ర గాయాలతో బయటపడిన సంఘటన మరవక ముందే అక్రమ మట్టి తవ్వకాల వినియోగానికి పంచాయతీ వాహనం వినియోగించడం పెద్ద చర్చినియాంశంగా మారింది ఇటువంటి ఘటనలు కార్యదర్శి కనుసైకిల్లో కొనసాగుతుందా! ప్రైవేట్ వ్యక్తుల హవా నడుపుతుందా! అన్న సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని భారీగా ప్రచారం కొనసాగుతుంది.

**పంచాయతీ ఘటనపై ఆరా తీయని జిల్లా అధికారులు?**

వరుస సంఘటనలతో పలుమార్లు ప్రజల నోట్లో నాని పంచాయితీ వినాయకపురం పంచాయతీ కార్యాలయం అటువంటి గ్రామంలోని కార్యదర్శి కూడా మౌనం వహించటం మండల స్థాయి అధికారులు సైతం అంటి అంటున్నట్లుగా ముట్టి ముట్టినట్లుగా వ్యవహరించడం వంటి కార్యక్రమాలు చూస్తుంటే కచ్చితంగా యా వత్తు పంచాయితీ కార్యాలయాన్ని ప్రైవేటు వ్యక్తుల హవా తోనే నడుపుతున్నారని తేట తెల్లమవుతుంది ఎంత జరుగుతున్న జిల్లా అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు అంత పట్టణ రహస్యంగా ఉందని అసలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వినాయకపురానికి ఎందుకు అంత స్పెషల్ గా వ్యవహరిస్తున్నారు తెలియని పరిస్థితి ఉందంటూ భారీ స్థాయిలో విమర్శిస్తున్నారు.

**సంఘటనన్ని సర్పంచి కను సైకిల్ లోనేనా!**

ఒక గ్రామంలోని ఓ సర్పంచ్ ప్రథమ పౌరునిగా గుర్తించటం పంచాయతీలో జరిగే సంఘటనలు అన్ని తమ దృష్టికి తీసుకువెళ్లడం వాటిని పరిష్కరించడం గ్రామ అభివృద్ధికి తోడ్పడటం వంటి కార్యక్రమాలతో పాటు సస్యశ్యామలగా ఉంచే బాధ్యత ఆయా సర్పంచులు మరియు వార్డు మెంబర్లదే! పంచాయతీలోని వస్తు కొనుగోలు చేయాలన్న వాటిని వినియోగించాలన్న సర్పంచికి తెలియ చేయాల్సిందే గతంలో జరిగిన విద్యుత్ షాక్కు సంఘటన ప్రథమ పౌరునికి తెలియక పోయినప్పటికీ మంగళవారం పంచాయితీ వాహనాన్ని అక్రమ మట్టి తవ్వకాలకు వినియోగించడం తెలిసి తెలియనట్లుగా వ్యవహరిస్తున్నారా! వారు కనుసైగలోనే కొనసాగుతుందా! పంచాయితీ సిబ్బందిని సైతం అక్రమ మట్టి తవ్వకాలకు నియమించింది ఎవరు ? అన్న సందేహాలు సైతం వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఇటువంటి వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని అక్రమ మట్టి తవ్వకాలకు పంచాయతీ వాహనాన్ని వినియోగించిన వ్యక్తిని ఆదేశాలు ఇచ్చిన వ్యక్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినాయక గ్రామస్తులు కోరుకుంటున్నారు. ఇట్టి విషయంపై పంచాయితీ కార్యదర్శులు చరవాణి ద్వారా వివరణ కొరకు సంప్రదించగా స్పందన కరువైంది.

# పారమిత విద్యా సంస్థల ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు

(తిమ్మాపూర్ మండలం తెలంగాణ పత్రిక ప్రతినిధి)

రామకృష్ణ కాలనీ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పారమిత విద్యా సంస్థల ఆధ్వర్యంలో గ్రామ మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. పారమిత విద్యాసంస్థల వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని,గ్రామ మహిళలను ప్రోత్సహించేందుకు,సంక్రాంతికి ముగ్గుల పోటీలను నిర్వహించామని తెలిపారు. సర్పంచ్ శ్వేత మాట్లాడుతూ మహిళలు ఇంటికి పర్మితం కాకుండా,ఆటలు,పాటలు, ముగ్గుల పోటీలతో,అన్ని రంగాలలో ముందు ఉండాలని మహిళలకు తెలిపారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన




మహిళలకు మొదటి బహుమతిగా ఇనుకొండ లక్ష్మి,రెండవ బహుమతి కిన్నెర రాధ వీరికి పారమిత విద్యాసంస్థల వారు బహుమతులను అందజేశారు.ఉప సర్పంచ్ పోలం మల్లేష్ మాట్లాడుతూ మహిళలు ఆటలు,పాటలతో పాటు,మహిళలు తలుచుకుంటే అన్ని రంగాలలో విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్ళాలని,మహిళలు అన్ని రంగాలలో రానించాలని,మహిళలు ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు.ద ఉప సర్పంచ్ పోలం మల్లేష్ యాదవ్ ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలకు టిఫిన్ బాక్స్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్వేత ప్రణీత్ రెడ్డి,ఉప సర్పంచ్ పోలం మల్లేష్ యాదవ్ వార్డ్ మెంబర్స్ కొమ్మెర వెంకట్ రెడ్డి,మాచర్ల సౌజన్య,కళ్ళెం బాలస్వామి,రొడ్డ శ్రీకాంత్, భూతం శ్రీకాంత్ మరియు పంచాయితీ కార్యదర్శి ప్రేమ్ కుమార్ మరియు గ్రామ ప్రజలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పాడి గేదెలకు గర్భకోశ పరీక్షలు మరియు నట్టల నివారణ మందులు పంపిణీ

-డి ఎల్ డి ఏ సహాయ సంచారకులు డాక్టర్ ప్రభాకర్, మండల పశువైద్య అధికారి రేఖా రసజ్ఞ రెడ్డి

వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 06 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండలం రామాయి పల్లి గ్రామంలో మంగళవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు.డి ఎల్ డి ఏ సహాయ సంచారకులు డాక్టర్ ప్రభాకర్, మండల పశు వైద్యాధికారి డాక్టర్ రేఖ రసజ్ఞ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత వైద్య శిబిరంలో పాడి గేదెలకు గర్భకోష వ్యాధి చికిత్సలు, నటల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాడి పశువుల అభివృద్ధి కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని, ఈ శిబిరంలో 48 పాడి



గేదెలకు చికిత్సలు మరియు 22 దూడలకు నట్టల నివారణ మందులు తాగించడం జరిగిందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని.డాక్టర్ రేఖ రసజ్ఞ రెడ్డి సూచించారు ఈ కార్యక్రమంలోరామాయపల్లి గ్రామ



సర్పంచ్,పశు సంపద అధికారి ఫజలుద్దీన్, సూపరిండెంట్ లక్ష్మీనారాయణ, వెంకటరమణ, రమేష్, వెంకటేష్, నవీన్, భాస్కర్ మరియు రైతులు పాల్గొన్నారు

# ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవు

-అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి...

-తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

సంగారెడ్డిజనవరి6:(తెలంగాణ పత్రిక) ప్రతినిధి....

ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులు, పోలీస్ మరియు రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలను సత్వరంగాపరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య అధికారులను ఆదేశించారు. జాప్యం చేసినట్లు దృష్టికి వస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద వివిధ శాఖల ద్వారా వెచ్చిస్తున్న నిధులు, తదితర అంశాలపై జిల్లా అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఇతర అవసరాలకు మళ్లిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేదలకు సేవ చేయాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని, ఎస్సీ, ఎస్టీల సమస్యల పట్ల మానవతా దృక్పథంతో



పనిచేయాలనిసూచించారు. పదోన్నతుల్లో, రోస్టర్ అమలులో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగితే సహించబోమని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ భూముల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్పొరేషన్ల ద్వారా అమలవుతున్న పథకాలు అర్హులైన పేదలకు చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.అట్రాసిటీ కేసులలో బాధితులకు చెల్లించాల్సిన పెండింగ్ నిధుల కోసం వెంటనే ప్రతిపాదనలు పంపాలని, అలాగే కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహకం, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద కావలసిన నిధులకు ప్రతిపాదనలు పంపితే వాటిని మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద ప్రతి గ్రామంలో అంగన్వాడీ , గ్రామ పంచాయితీ భవనాలు, గోదాము, మహిళా భవనము, పాఠశాల కాంపౌండ్ నిర్మాణాలకు తక్షణమే మంజూరులు పొందాలని సూచించారు. జిల్లాలో నిధులు అందుబాటులో ఉన్నందున మంజూరులు తీసుకో వలసిన బాధ్యత ఎంపీడీవోలదని పేర్కొన్నారు. అనంతరం పటాన్చెరు మండలం ఇంద్రేశం గ్రామానికి చెందిన పది మంది ఎస్సీ రైతులకు డ్రాఫ్ట్ పాస్‌బుక్‌లను అందజేశారు. పలువురు ఎస్సీ, ఎస్టీలు తమ సమస్యలపై అందజేసిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, జిల్లా శంకర్, అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, అదనపు ఎస్పీ రఘునందన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ అఖిలేష్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, డీఎస్పీలు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో అభ్యంతరాలు తెలుపండి

-ఈనెల 10వ తేదీన ఫైనల్ ఓటరు జాబితాను ప్రచురిస్తాం

-జిల్లా కలెక్టర్ కె. హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 06 (తెలంగాణ పత్రిక):

ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపాలని అని జిల్లా కలెక్టర్ కె. హైమావతి గుర్తింపు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు. పురపాలక ఎన్నికలు త్వరలో నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లాస్థాయిలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, ప్రజ్ఞాపూర్- గజ్వేల్ మున్సిపాలిటీలలో త్వరలో సాధారణ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో ఆయా మున్సిపల్ వార్డులలో ఓటర్ జాబితాను రూపొందించడం జరిగిందని అన్నారు. వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ జాబితాను రూపొందించడం జరిగింది. ఓటర్ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలిపితే ప్రభుత్వానికి తెలియజేస్తామని తెలిపారు. ఈనెల 10వ తేదీన ఫైనల్ ఓటరు జాబితాను ప్రచురించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు మల్లికార్జున్, రమేష్ కుమార్, నాగేంద్ర, బాలకృష్ణ, వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీ ఎస్ పీ రానున్న ఎంపీటీసీ జడ్ పీ టీ సీ ఎన్నికల్లో పోటీకి సిద్ధం

-బహుజనులకు రాజ్యాధికారం కోసం పనిచేస్తున్న ఏకైక పార్టీ బీ ఎస్ పీ

-సర్వ సమానత్వం కోసం పాటుపడుతున్న బీ ఎస్ పీ పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించాలి

-బీఎస్పీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు పడిగల వెంకట్

జనవరి 06 (తెలంగాణ పత్రిక):

చర్ల మండల కేంద్రంలో ఉన్న బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం పార్టీ మండల అధ్యక్షులు కొండా చరణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ భద్రాచలం నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు పడిగల వెంకట్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పడగల వెంకట్ మాట్లాడుతూ మహనీయులను స్మరించుకుంటూ చర్ల మండలంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారని, బెహన్ కుమారి మాయావతి ఆదేశాల మేరకు గౌరవ నీయులు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ ఆదేశాల మేరకు భవిష్యత్తు కార్యాచరణలో భాగంగా సమావేశంలో




చర్చించుకున్నారు. రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండలంలోని అన్ని స్థానాలకు పోటీ చేస్తుందని తెలియజేశారు. కాంగ్రెస్, టీఆర్ఎస్, బీజెపీ పార్టీలు అగ్రవర్ణ ఆదిపత్య కుల భావాజాలం కలిగిన జాతులను రాజ్యాధికారం తీసుకురావడం కోసం, సంపదను కట్టబెట్టడం కోసం ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే ఎస్సీ, ఎస్టీ, బీసీ మత మైనారిటీ ప్రజలైన బహుజనలకు రాజ్యాధికారం రావాలని నిరంతరం కృషి చేస్తుందన్నారు. సమాజంలో ఎవరు ఎంత జనాభా కలిగి ఉన్నారో అంత వాటా సమానంగా పంచాలని సర్వ సమానత్వం కోసం పాటుపడుతున్నటువంటి బిఎస్పీకి అధికారం ఇవ్వడం ద్వారా సమాజంలో శాంతి నెలకొల్పబడుతుందని, సంపద సమానంగా పంచబడుతుందని తెలిపారు. భారత రాజ్యాంగం రక్షణ కోసం అమలు కోసం నిరంతరం పాటుపడే పార్టీ బిఎస్పి అని అన్నారు. ఈ ప్రాంతంలో బీఎస్పి గెలవడం ద్వారానే అభివృద్ధి జరుగుతుందని, ఈ విషయాన్ని ప్రజలు, మేధావులు, విద్యావంతులు, యువకులు, విద్యార్థులదరూ గమనించాలని కోరారు. బహుజనులు ఐక్యంగా బీఎస్పీ నుంచి పోటీ చేసే అభ్యర్థులను గెలిపించుకోవాలని, రానున్న ఎన్నికల్లో బహుజనుల సత్తా చూపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ మాజీ ఇన్చార్జి పార్టీ సీనియర్ నాయకులు సామల ప్రవీణ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సోయం శ్రీమూర్తులు, పార్టీ మండల కార్యదర్శి గుర్రాల విజయ్ కుమార్, పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎస్ కే జహీరుద్దీన్ భాష, పార్టీ మండల ఈసీ మెంబర్ మల్లం జోగయ్య పార్టీ నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# 8న గాంధారికిరాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి రాక

కామారెడ్డి ,జనవరి 6, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రవ్వవసాయ రైతు సంక్షేమ కమీషన్ ఛైర్మెన్ కోదండ రెడ్డి , శ్రీ రాములు నాయక్ కమీషన్ సభ్యులు తేది: 08-01-2026, ఉదయము,10:00 గంటలకు మారుతి ఫంక్షన్ హాల్ గాంధారి మండలం నందు (అటవీ హక్కుల చట్టం,2005) పోడుభూముల పై గిరిజన రైతులతో సమావేశము ఏర్పాటు చేయుచున్నారు. కావున పోడు భూముల పట్టాల పైన సమస్యలు ఉన్న గిరిజన రైతులు ఈ యెక్క సమావేశమునకు హాజరు కాగలరు అని కామారెడ్డిజిల్లా గిరిజన సంక్షేమ అధికారి తెలి పారు.

# బిఆర్ఎస్ పార్టీ దిమ్మెను కూల్చడం హేయమైన చర్య




చిలుకూరు జనవరి 06: ( తెలంగాణ పత్రిక )

చిలుకూరు మండలంలోని కొండాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ దిమ్మెను కూల్చి వేసిన వారిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలనీ, భవిష్యత్తులో ఇలాంటి చర్యలు చెపట్టకుండా వారిపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ మండల కమిటీ డిమాండ్ చేసింది. ఇట్టి కార్యక్రమంలో మండల పార్టీ మండల అధ్యక్షులు కార్యదర్శి జానకి రామాచారి, అంబాల.రాంబాబు, మాజీ జడ్పీటీసీ భట్టు శివాజీ నాయక్, మాజీ జడ్పీ కోప్షన్ షేక్ జానిమియా,బెల్లంకొండ ఆంజనేయ,తాళ్లూరి శ్రీనివాస్,పల్లా రంగయ్య, వేనేపల్లి ఉపేందర్, బాలాజీ,నాగరాజు, రాఘవేంద్ర,వెంకన్న, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# నీటి గుంతలో పడి రెండేళ్ల బాలుడు మృతి

కామారెడ్డి , జనవరి 6 ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



బాతుల తాగునీటి కోసం ఏర్పాటు చేసిన నీటి గుంతలో పడి రెండేళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన కామారెడ్డి జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. బాలుడి తల్లి దండ్రులు, పట్టణ సీఐ నరహరి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బుద్ధ భాస్కర్, శివలీల అనే భార్య భర్తలు సుమారు 8 నెలల నుండి కామారెడ్డి రాజీవ్ నగర్ కాలనీలో గల వారాహి ఫామ్ హౌస్ లో వాచ్మెన్ గా పనిచేస్తున్నారు. వీరికి రెండు సంవత్సరాల కొడుకు రన్విత్ కుమార్ ఉన్నాడు. అయితే రోజూ లాగే ఆడుకుంటూ సోమవారం సాయంత్రం సమయంలో రన్విత్ కుమార్ బాతుల తాగునీటి కోసం ఏర్పాటుచేసిన గుంతలో ప్రమాదవ జారిపడిపోయాడు. అది చూసిన తల్లి శివలీల అరుపులు, కేకలు వేయగా వచ్చి చూసేసరికి బాలుడు నీటి గుంతలో శవమై ఉన్నాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుగుతున్నట్టు సీఐ నరహరి వివరించారు.

# నూతన ఎలక్ట్రికల్ చెత్త సేకరణ ఆటోను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల

జనవరి 6 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మార్కాపురం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం లోనిదకంభం పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా, ప్రభుత్వం నుంచి మంజూరైన నూతన ఎలక్ట్రికల్ చెత్త సేకరణ ఆటోను గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మంగళవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా ప్రారంభించారు.రిబ్బన్ కట్ చేసి వాహనాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిశుభ్రతే లక్ష్యంగా గ్రామ పంచాయతీలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఆయన పేర్కొన్నారు. పర్యావరణ హితం, కాలుష్య రహిత పారిశుద్ధ్య సేవల కోసం ఎలక్ట్రికల్ వాహనాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, వీటి ద్వారా ఖర్చు తగ్గడమే కాకుండా పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించే ప్రక్రియలో ప్రజలు సహకరించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

